కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం 25 ఆగస్టు 2024

సంపుటి: 14, సంచిక: 142, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

వయనాడ్ బాధితులకు 20 లక్షలు

స్థానిక ఎమ్మెల్యేకు అందజేసిన సీతక్క

హైదరాబాద్ ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): ఆపదలో ఉన్నామంటే నేనున్నాంటూ ఆదుకునే మంత్రి సీతక్క మరోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. ఇటీవల ప్రకతి భీభత్సానికి అతలాకుతలమైన కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితులకు ఆమె ఆర్థిక సహాయం చేశారు. వయనాడ్ జిల్లాలో శనివారం మంత్రి సీతక్క పర్యటించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలిసి ఆమె ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధిత ..మిగతా 2లో

వరంగల్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

త్వరితగతిన సిద్ధం చేయండి

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్ ఆగస్టు 24 (నిఘా న్యూస్) వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, ..మిగతా 2లో

ఎన్ కన్వెన్షన్ (ఫైల్ ఫోటో)

నేల మట్టమైన కింగ్ నాగార్జున ఎన్ కన్వెన్షన్

- హడలెత్తిస్తున్న హైడ్రా, ఆక్రమణలపై కొరడా
- సినీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం
- అక్రమార్కుల గుండెల్లో హైడ్రా దడ

శేరిలింగంపల్లి ఆగస్టు 24 (నిఘా న్యూస్): టాలీవుడ్ సినీ హీరో కింగ్ నాగార్జున ఖంగు తినేలా హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాండ్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) అధికారులు ఎన్ కన్వెన్షన్ హాల్ ను శనివారం పూర్తిగా నేలమట్టం చేశారు. నాగార్జున అక్కినేని నిర్మించిన అక్రమ కట్టడాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది.గత కొన్నేళ్లుగా ఈ అక్రమ కట్టడంపై అనేక ఆరోపణలు వచ్చినా ఏ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోలేక పోయింది. అయితే తాజాగా హైడ్రా చేపట్టిన కూల్చివేతలో భాగంగా నాగార్జునకు చెందిన కన్వెన్షన్‌పై చర్యలు చేపట్టారు. ఇప్పటినుంచో వివాదాస్పద కొనసాగుతున్న ఎన్ కన్వెన్షన్ హాల్ గురించి పూర్తిగా తెలుసుకుందాం.సినీ హీరో నాగార్జున మాదాపూర్ ఖానామెట్ తమ్మిడికుంట చెరువును ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారు అనే ఆరోపణలు అప్పట్లో టిఆర్ఎస్ మంత్రి హరీష్ రావుతో సహా ఇతర టీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.అయితే ఆ సమయంలో కూల్చివేతకు సిద్ధం కావడంతో పార్టీలోని కీలక నేతతో ఉన్న సన్నిహిత సంబంధాల వల్ల అది అటకెక్కిందని ఊహాగానాలు వినిపించాయి.కాగా సర్వే నెంబరు 37లోని 29.24 ఎకరాలలో ..మిగతా 2లో

ఎన్ కన్వెన్షన్‌ను నేలమట్టం చేసిన హైడ్రా అధికారులు

ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు

పదేళ్ల కాలంలోని ఆక్రమణలపై దృష్టి

ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు

ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై డిప్యూటి సీఎం భట్టి

న్యూఢిల్లీ ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థించారు. గత కొన్నేళ్లుగా రాజధానిలో చెరువులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి అక్రమ నరిమాణాలు చేస్తారని అన్నారు. వీటిని కూల్చేయడం సరైందేనని అంటూ ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్పందించారు. శనివారం విరిడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ అని.. వీటిని కాపాడుకోవాలం టూ పర్యావరణ వేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు. చెరువులను ..మిగతా 2లో

ఎన్ కన్వెన్షన్‌ను నాడు కూల్చమన్న హైకోర్టు...

మల్లా స్టే ఇచ్చుడేంది

కబ్జాలకు కారణమైన కేటీఆర్‌ను అరెస్టు చేయండి

- చెరువులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు
- ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చాలన్న సుప్రీంకోర్టు
- జడ్జిలు దీనిపై పునరాలోచన చేయాలి
- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై 2014లోనే ఉత్తర్వులు
- హైకోర్టు తీర్పును తొక్కి పెట్టిన కేటీఆర్ వివరణ ఇవ్వాలి
- కేటీఆర్ హయాంలో అనేక చెరువులు మాయం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

గౌరవ న్యాయ మూర్తులకు విజ్ఞప్తి.. లంచ్ మోషన్ అని ఆగం ఆగం కేసులు వినకండి

హైదరాబాద్ ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని భాజపా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు దుయ్యబట్టారు. ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టాలని హైకోర్టు 2014లోనే ఉత్తర్వులిచ్చిందని, కానీ, పదేళ్లు అధికారంలో ఉన్న భారాస కూలగొట్టలేదని అన్నారు. ఇందుకు దీనిని తొక్కి పెట్టారో కెటిఆర్ చెప్పాలన్నారు. కోర్టు ఆదేశాలను కూడా బేఖాతర్ చేశారని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన విరిడియాతో మాట్లాడుతూ చెరువులు ఎక్కడెక్కడ కబ్జా చేశారో పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. భారాస, కాంగ్రెస్ నేతలు పరస్పరం తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను ..మిగతా 2లో

రాజ్ భవన్ రోడ్‌లో నాలాలపై ఆసుపత్రి కట్టారు

తిరుమల కొండపై... సిఫారసు లేఖల దందా

సిఫారసు లేఖలు ఇస్తే నెలకు 15 నుండి 20 లక్షలు ఇస్తామని దళారుల బేరం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

తిరుపతి అగస్ట్ 24 (నిఘా న్యూస్): తిరుమల కొండపై దళారీ వ్యవస్థ వేళ్లూనికుని పోయిందని, ఎన్ని సంస్కరణలు చేపడుతున్నామని అధికారులు, ప్రభుత్వం ప్రకటించినా కొత్త రూపంలో ఈ వ్యవస్థ పుట్టుకొస్తూనే ఉన్నదని తాజా ఉదాహరణలు వెల్లడి చేస్తున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆరోపించారు. అన్ని పనులకు స్వామిని వస్తువుగా వాడుకోవడం, అవినీతి పెచ్చరిల్లి పోవటం తదితర కారణాల రీత్యా ఈ పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. తిరుమల కొండపై దళారీ వ్యవస్థ ఎంత బలంగా ఉందంటే స్వయంగా మంత్రులను సైతం మీ లేఖలు ఇవ్వండి.నెలకు రూ.15 నుంచి 20 లక్షలు చెల్లిస్తామని చెప్పే స్థాయికి వెళ్లారంటే వీరి పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంద న్నారు. తిరుమల కొండపై దళారీలు ఏ స్థాయిలో ఉన్నా వారిని ప్రాసిక్యూట్ చేయా లని, దళారీ వ్యవస్థను రూపుమాపటానికి పారదర్శకత ఒకటే మార్గమని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుమల జెఇఓ కార్యాలయానికి ఏ ఎమ్మెల్యే, ఏ మంత్రి, ఏ ముఖ్యమంత్రి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిల్లో ఉన్నటువంటి ఏ కార్యాలయం నుంచి ఎన్ని సిఫార్సు లేఖలు వస్తున్నాయి అనే విషయాన్ని ప్రతిరోజు వెల్లడించడం ద్వారా వీటిని అరికట్టడానికి సాధ్యమవు తుందని తెలిపారు. మొదటి నుంచి తాము ఈ డిమాండ్ ను చేస్తున్నా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం మౌనంగానే ఉన్నాయని పారదర్శకత పాటించకుండా, దళారీ వ్యవస్థను ప్రక్షాళన చేయడం ఏ రకంగానూ సాధ్యం కాదని తక్షణం చర్యలు చేపట్టాలని కందారపు మురళి సూచించారు.

తీవ్రవాదం నుండి... దేశానికి విముక్తి కల్పిస్తాం

మావోయిస్టుల తీవ్రవాదానికి ఇప్పటివరకు 17 వేల మంది బలి

ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

2

కోర్టులో కంటతడి పెట్టుకున్న... హత్యాచార నిందితుడు

తాను నిర్దోషినంటూ కోర్టులో భావోద్వేగం

కోల్‌కతా ఆగస్ట్ 24 (నిఘా న్యూస్) దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ తాను నిర్దోషినంటూ కోర్టులో భావోద్వేగానికి గురయ్యాడు. కేసులో నిందితుడు, అనుమానితులపై పాలిగ్రాఫ్ ..మిగతా 2లో

మహిళా కమిషన్ ముందు హాజరైన కేటీఆర్

రాఖీలు కట్టిన మహిళా కమిషన్ ఉద్యోగులు

రాష్ట్రంలో మహిళల సమస్యలపై కమిషన్‌కు ఫిర్యాదు

హైదరాబాద్ ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యల పట్ల ఇప్పటికే విచారం వ్యక్తం చేశానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ ఆర్ తెలిపారు. మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేత లు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి రాజకీయం చేశా రన్నారు. భారాస మహిళా నేతలపై దాడి చేశారని ఆరో పించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించా లని విచారణకు వచ్చినట్లు ..మిగతా 2లో

ఆర్టీసీలో ఇక... జాబుల జాతర

ప్రమాద వశాత్తు మరణించిన ఉద్యోగికి కోటి రూపాయల బీమా

259వ రోజుకు 81 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణం

ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం

2

వివేకానంద హత్యపై... జగన్ ధర్నా చేయాలి

మృతులకు పరిహారం అందజేసిన విషయ పరిజ్ఞానం లేని జగన్

మృతుల దగ్గరికి వెళ్లి నవ్వుతాడు, బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడు

హోంమంత్రి వంగలపూడి అనిత

2

విశాఖలో... మంకీపాక్స్ ఆర్టీ పీసీఆర్ కిట్ ఉత్పత్తి

విశాఖపట్నం ఆగస్టు 24 (నిఘా న్యూస్) విశాఖ మెడ్‌టెక్ జోన్ మరో ఘనతను సొంతం చేసుకుంది. కరోనా సమయంలో ఆరోగ్య రంగానికి కావాల్సిన పలు దేశీయ ఉత్పత్తులు అందించిన ఈ సంస్థ తాజాగా మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తయారైన తొలి మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్‌ను ఉత్పత్తి చేసింది. మెడ్‌టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్ డీఎక్స్ మంకీ పాక్స్ కెకె ఆర్టీ-పాక్స్ పేరిట కిట్ రూపకల్పన చేసింది. ఈ కిట్‌కి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి అత్యవసర అనుమతి లభించింది. ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణలలో ముందంజలో ఉన్న భారతదేశ స్థానాన్ని ఈ ఆవిష్కరణ ప్రతిబింబిస్తుందని మెడ్‌టెక్ జోన్ సీఈవో డాక్టర్ జితేంద్రశర్మ అన్నారు.

డిసెంబర్ 1 నుండి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం

నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి.. నిర్మాణ 60 వేల కోట్ల ఖర్చు

క్రెడాయ్ సౌత్‌కాన్ కార్యక్రమంలో మంత్రి నారాయణ

అమరావతి ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై ఏపీ మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.నాలుగేళ్లలోనే రాజధాని నిర్మాణానికి పూర్తి చేస్తామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని వెల్లడిరచారు. అభి వృద్ధిని ఒక్కచోటే పరిమితం చేయడం తమ ప్రభుత్వం ఉ ద్దేశం కాదని మంత్రి నారాయణ తెలిపారు. రాజధానితో పాటు 26 జిల్లాలను కూడా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నా రు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.60 వేల కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో జరిగిన క్రెడాయ్ సౌత్ కాన్ 2024 కార్యక్రమానికి మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సాధ్యమైనంత తొందరగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వచ్చే నెల మొదటి వారంలో ఐఐటీ నిపుణుల కమిటీ నివేదిక ..మిగతా 2లో

హైడ్రా పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ ఫాంహౌస్‌ను కూల్చివేయండి

కబ్జాలు చేసిన వారి పైనా, అనుమతులు ఇచ్చిన వారి పైన కేసులు నమోదు చేయండి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

2

ఎన్ కన్వెన్షన్‌ను నాడు కూల్చమన్న హైకోర్టు... మళ్లా స్టే ఇచ్చుడేంది

నేల మట్టమైన కింగ్ నాగార్జున ఎన్ కన్వెన్షన్

మొదటి పేజీ తరువాయి...

తమ్ముడికుంట చెరువు విస్తరించి ఉంటే, అందులో సుమారుగా మూడు ఎకరాలకు పైగా ఎన్ కన్వన్షన్ కోసం ఆక్రమించారు అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ చెరువులో నాగార్జున పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడి ఎన్ కన్వెన్షన్ నిర్మాణం చేపట్టడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇదిలా ఉండగా 3.5 ఎకరాల ఆక్రమిత భూమిలో నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయాలని పలు ఫిర్యాదులు వచ్చిన అప్పటి ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూకబ్జాలు,ఆక్రమణలపై దృష్టిపెట్టి, జీహెచ్ఎంసీ పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా కొరడా ఝుళిపించేలా పూర్తి అధికారాలను అప్పగించింది. గ్రేటర్ పరిధిలోని ప్రముఖులు ఆక్రమించిన స్థలాల్లో నిర్మించిన భవనాలు,ఇతర కన్వెన్షన్లపై దృష్టి పెట్టి కూల్చివేసింది. ప్రస్తుతం కూల్చివేతల వ్యవహారం సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. గతంలో ఎన్నో ప్రభుత్వాలు నోటీసులు ఇవ్వడం, చివరకు లాబీయింగ్‌తో లొంగిపోయి వదిలేయడం జరిగింది.కానీ రేవంత్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంపై హర్షం వ్యక్తమవుతున్నది.

ఎప్పటినుంచో వివాదం..

మాదాపూర్ సమీపంలోని తమ్మిడికుంట వద్ద ఎన్3 రియాల్టీ ఎంటర్ ప్రైజెస్ కింద ఈ ఎన్ కన్వెన్షన్ ను ఏర్పాటు చేశారు.దీనికి సినీ హీరో అక్కినేని నాగార్జున వ్యవస్థాపక భాగస్వామిగా ఉన్నారు. మొత్తం 10 ఎకరాలలో విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు.పిల్లర్లు లేకుండా హై సీలింగ్ తో దీన్ని ఏర్పాటు చేశారు. 2-3 వేల మంది కూర్చునేందుకు వీలుగా మెయిన్ హాల్, 300-400 సీట్ల సామర్థ్యంతో డైమండ్ హాల్, 500-750 సీట్ల సామర్థ్యంతో బనయన్ హాల్ ఉంది. ఔట్ డోర్లో ఈవెంట్లు, ప్రీ వెడ్డింగ్, వెడ్డింగ్స్ తో పాటు ఇతర ఫంక్షన్లు చేసుకునేలా అందమైన లాన్, సుందరమైన కట్టడాలతో నిర్మాణం చేశారు. 2015 ఆగస్టు 20 నుంచి ఈ హాల్ కార్యకలాపాలు కొనసాతున్నాయి. అయితే ఎస్టీఎల్, బఫర్ జోన్లోని 3 ఎకరాల చెరువు స్థలాన్ని కబ్జా చేసి నిర్మించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి.

మాదాపూర్ సమీపంలోని తమ్మిడికుంట వద్ద ఎన్3 రియాల్టీ ఎంటర్ ప్రైజెస్ కింద ఈ ఎన్ కన్వెన్షన్ ను ఏర్పాటు చేశారు.దీనికి సినీ హీరో అక్కినేని నాగార్జున వ్యవస్థాపక భాగస్వామిగా ఉన్నారు. మొత్తం 10 ఎకరాలలో విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు.పిల్లర్లు లేకుండా హై సీలింగ్ తో దీన్ని ఏర్పాటు చేశారు. 2-3 వేల మంది కూర్చునేందుకు వీలుగా మెయిన్ హాల్, 300-400 సీట్ల సామర్థ్యంతో డైమండ్ హాల్, 500-750 సీట్ల సామర్థ్యంతో బనయన్ హాల్ ఉంది. ఔట్ డోర్లో ఈవెంట్లు, ప్రీ వెడ్డింగ్, వెడ్డింగ్స్ తో పాటు ఇతర ఫంక్షన్లు చేసుకునేలా అందమైన లాన్, సుందరమైన కట్టడాలతో నిర్మాణం చేశారు. 2015 ఆగస్టు 20 నుంచి ఈ హాల్ కార్యకలాపాలు కొనసాతున్నాయి. అయితే ఎస్టీఎల్, బఫర్ జోన్లోని 3 ఎకరాల చెరువు స్థలాన్ని కబ్జా చేసి నిర్మించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి.

మొదటి పేజీ తరువాయి...

హైడ్రా బృందం కూల్చివేసిన ఘటన ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయ్యింది. మూడున్నర ఎకరాలు తుమ్మడి చెరువును కబ్జా చేసి కన్వెన్షన్‌ను నిర్మించారని అధికారులకు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన హైడ్రా నేలమట్టం చేసింది. ఈ క్రమంలో హైకోర్టును ఆశ్రయించడంతో నాగార్జునకు ఊరట లభించింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై బీజేపీ ఎంపీ రఘునందనరావు స్పందించారు. 'గౌరవ న్యాయ మూర్తులకు విజ్ఞప్తి. లంచ్ మోషన్ అని ఆగం ఆగం కేసులు వినకండి. ఒక్క బిల్డింగ్ కూలిపోతే ఏమవుతుంది. 2007, 2008లో చెరువుల కాపాడాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. చెరువులో నిర్మాణాలు ఉంటే ఎలాంటి నోటిసులు ఇవ్వకుండా కూల్చాలని సుప్రీంకోర్టు చెప్పింది. మళ్ళీ జడ్జీలు స్టే ఇచ్చుడు ఏంది. పిల్లలు నాలల కొట్టుకోపోతే ఏం చేశారు. డీ మార్కు చేసిన అనుమతులు లేకుండా కట్టిన నిర్మాణలను కూల్చివేయాలని హైకోర్టు చెప్పింది. ఒక్కసారి హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత మళ్ళీ హైకోర్టు జడ్జిలు చేయబడమేంటి..?. దయచేసి హైకోర్టు జడ్జిలు కూడా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు

సహకరించాలని న్యాయస్థానానికి రఘునందనరావు విజ్ఞప్తి చేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు డ్రామాలు రక్తికట్టించేలా మాట్లాడుతున్నారు. 1994లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో మిరాలం చెరువు కబ్జాపై స్పందించారు. 2010 లో ఎఫ్టీఎల్, శిఖంలలో ఎవరు ఏం కట్టినా కూల్చివేయాలని కోర్టు చెప్పింది. 157జీవోను 6 /4 2010లో ప్రభుత్వం తీసుకుని వచ్చింది. 18మందితో లేక్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పుడు విరీరాలం ట్యాంక్ పరిస్థితి ఏంటో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. ఎన్ కన్వెన్షన్‌ను 2014లో కూల్చివేయమని హైకోర్టు ఆదేశించింది. అప్పటి నుంచి ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలి.. ఎన్ కన్వెన్షన్ వెనుక ఉన్న లాలూచీ ఏంటో కేటీఆర్ చెప్పాలి. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా అధికారులతో కలిపి అధికారుల కమిటీ వేశారు. ముందు కేటీఆర్ జన్వాడా ఫాం హౌస్ కూల్చి వేయండి. కవిత, కేటీఆర్ ఫాం హౌస్‌ను కూల్చేందుకు ఎందుకు భయపడుతున్నారు. హైడ్రా వేసింది మంచి ఉద్దేశ్యంతో అయితే బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కట్టడాలు కూల్చి వేయాలి. కబ్జాలను పాల్పడిన నేతలపై కేసులు పెడితే వారిని ఎందుకు అరెస్టు చేయలేదు. రాజ్ భవన్ రోడ్‌లో నాలాలపై ఆసుపత్రి కట్టారు. భారీ భవనాలను నిర్మించారు. చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోని కేటీఆర్‌ను మొదటి ముద్దాయిగా అరెస్టు చేయాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని, ఇందులో ఎవరికీ మినహాయింపు ఉండరాదన్నారు. ఈ విషయంలో చిత్తశుద్ధిని చాటాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

హైడ్రా పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

హైదరాబాద్ ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. విరీడియాతో ఆయన మాట్లాడుతూ 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు. ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింప జేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని, అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడుతున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చి వేయాలంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, అదే నిజమైతే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

డిసెంబర్ 1 నుండి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

అందుతుందని నారాయణ చెప్పారు. నివేదిక వచ్చిన తర్వాత కొత్తగా టెండర్లు పిలుస్తామని తెలిపారు. పాత టెండర్లను క్లోజ్ చేస్తున్నామని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం అంచనాలు పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో 41వేల కోట్లకు టెండర్లు పిలిచామని తెలిపారు. ఇప్పుడు 60 వేల కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. సాధ్యమైనంత తొందరగా రాజధాని పనులు పూర్తిచేస్తామని స్పష్టత ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజధాని అమరావతిపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అధికారం చేపట్టిన వెంటనే అమరావతిలో పర్యటించిన ఆయన రాజధాని నిర్మాణం దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా చేపట్టారు.కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్ %-%2024 ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బిల్డర్లు హాజరయ్యారు. సౌత్ కాన్‌కు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వచ్చారు. నిర్మాణ రంగం అభివృద్ధికి అధికారులతో సవిరీక్షిస్తున్నట్లు వెల్లడిరచారు. బిల్డర్ల అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్ శాఖతో అన్ని శాఖల సాఫ్ట్‌వేర్‌లను అనుసంధిస్తామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని వెల్లడించారు.

కోర్టులో కంటతడి పెట్టుకున్న... హత్యాచార నిందితుడు

మొదటి పేజీ తరువాయి...

పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కోల్‌కతా కోర్టులో సంజయ్‌రాయ్‌ని సీబీఐ హాజరు పరిచినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. పాలీగ్రాఫ్ టెస్ట్‌కు ఎందుకు సమ్మతి తెలుపుతున్నావని రాయ్‌ని కోర్టు ప్రశ్నించినప్పుడు అతను కంటతడి పెట్టాడు. తాను అమాయకుడినని బలంగా నమ్ముతున్నందునే లై-డిటెక్టర్ టెస్ట్‌కు అంగీకరించానని చెప్పాడు. నేను ఎలాంటి నేరం చేయలేదు. నన్ను ఇరికించారు. పాలిగ్రాఫ్ టెస్ట్‌లో ఆ విషయం బయటపడొచ్చని ఆశాభావం వ్యక్తం చేశాడు. అనంతరం రాయ్‌కి పాలీగ్రాఫ్ టెస్ట్ చేసేందుకు కోర్టు అనుమతిస్తూ, 14 రోజుల జ్యుడిషిల్ కస్టడీకి ఆదేశించింది. సంజయ్ రాయ్‌తో పాటు ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్, మరో ఐదుగురికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

ఆర్టీసీలో ఇక... జాబుల జాతర

ప్రమాద వశాత్తు మరణించిన ఉద్యోగికి కోటి రూపాయల బీమా

259వ రోజుకు 81 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణం

ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం

హైదరాబాద్ ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని, తర్వలోనే 3035 ఉద్యోగాలను కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో టీజీఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా ఎంవోయూ చేసుకుంటుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రానివ్వకుండా, ప్రభుత్వం త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు చేస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలకు అందించడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఆర్టీసీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఆర్టీసీని పట్టించుకోలేదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్టలక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కా చెల్లల్లకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు. ఇంటర్నల్ ట్రాన్స్‌రెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన



వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసు కుంటున్నామని, మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరఫున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80 కోట్ల పెమెంట్స్ జరిగాయని రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచ్చి చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి, ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంత రం ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు.

వివేకానంద హత్యపై...

జగన్ ధర్నా చేయాలి

మృతులకు పరిహారం అందజేసిన విషయ పరిజ్ఞానం లేని జగన్

మృతుల దగ్గరికి వెళ్లి నవ్వుతాడు, బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడు

హోంమంత్రి వంగలపూడి అనిత

అనకాపల్లి ఆగస్ట్ 24 (నిఘా న్యూస్) అవాస్తవాలు, అబద్దాలు చెప్పడం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యలు చేశారు. శనివారం హోంమంత్రి విరీడియాతో మాట్లాడుతూ.. బాబాయ్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలన్నారు. జగన్ మృతుల దగ్గరికి వెళ్లి నవ్వుతాడు, బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడు అంటూ మండిపడ్డారు. ఎల్జి పాలిమర్స్ ఘటం జరిగినప్పుడు బాగా తీవ్రంగా గాయపడిన వారికి 20 వేలు పాక్షికంగా గాయపడిన వారికి 10 వేలు ఇవ్వమని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రకటించారని గుర్తుచేశారు. ఇప్పుడు పరిహారం గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. పాలిమర్స్ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా, ముగ్గురు మృతులకు ఇప్పటికీ కోటి రూపాయల పరిహారం అందలేదన్నారు. ఎసెన్షియ ప్రమాద ఘటన లో మృతి చెందిన 17 మంది మృతులకు, 36 మందికి క్షతగాత్రులకు ఆర్‌టీజీఎస్ ద్వారా డబ్బులు పంపడం జరిగిందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ తెలిసీతెలియకుండా శవాలు విరీద పేలాలు ఏరుకున్నట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి

చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ప్రమాద బాధితులకు న్యాయం చేశారన్నారు. ఎల్జి పాలిమర్స్ వద్ద వైసీపీ ప్రభుత్వం తీసుకున్న రూ.150 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక పాఠశాలలో రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని చెప్పిన జగన్ రెండు బోర్డులు తప్ప ఏవిరీ ఏర్పాటు చేయలేదన్నారు. రియాక్టర్లు పాడయినప్పుడు కంపెనీ యజమాన్యాలు స్పందించి సరి చేస్తే ప్రమాదాలు జరగవని చెప్పారు. ఒక్కొక్క రియాక్టర్‌కు పది లక్షలు నుంచి కోటి రూపాయలు ఖర్చవుతుందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు సంభవించేటప్పుడు అలారం కూడా మోగని పరిస్థితి ఉందన్నారు. కంపెనీల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్ర స్థాయిలో హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

వరంగల్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి...

సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సవిరీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టాడానికి తగు మాస్టర్ ఎలాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్‌స్టలెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కవిరీషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్‌స్టలెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిల్మెంట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిల్మెంట్ ఫోటోలను తీసి, అంతకు ముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

తీవ్రవాదం నుండి... దేశానికి విముక్తి కల్పిస్తాం

రాయ్‌పూర్ ఆగస్టు 24(నిఘా న్యూస్): మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోద్కెనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

వయనాడ్ బాధితులకు 20 లక్షలు

మొదటి పేజీ తరువాయి...

కుటుంబాలను ఆదుకోవడం కోసం ఆమె సేకరించిన రూ.20 లక్షల చెక్‌ను స్థానిక ఎమ్మెల్యే టి సిద్దికికి అందించారు. చెక్కుతో పాటు దుస్తులు, నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు.కొండచరియల కింద పడి గుర్తు పట్టలేనంతగా మారిపోయిన వందల మృతదేహాలను సామూహిక ఖననం చేసిన ముండక్కై స్మశాన వాటికలో మృతులకు సీతక్క శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొందరు మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కాగా, ఇటీవల వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకృతి విలయతాండవం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తగా కొండ చరియలు విరిగిపడి కొన్ని గ్రామాలకు గ్రామాలే నేలమట్టం అయ్యాయి. ఈ విషాద ఘటనలో దాదాపు 400 మందికి పైగా మృతి చెందగా వేయి మందికి పైగా గాయాల పాలయ్యారు. ప్రకృతి భీభత్సం వల్ల కొన్ని వందల కుటుంబాల గూళ్లు చెదిరిపోయాయి.

మహిళా కమిషన్ ముందు హాజరైన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వసతి గృహాల్లో పిల్లల సమస్యలపై ప్రస్తావించినట్లు కేటీఆర్ తెలిపారు. అంతకుముందు విచారణ సందర్భంగా కేటీఆర్‌కు మహిళా కమిషన్ సభ్యులు రాఖీలు కట్టారు. మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చేందుకు ఈరోజు మహిళ కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారు. వివర

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో పలువురుని అలరించారు. శ్రీకృష్ణుని వేషధరణ లో చిన్నారులు వేధాన్స్ సాయిచరణ్ వేషధారణ అందరిని ఆకట్టుకుంది.

–సూర్యాపేట, ఆగస్టు 24 (నిఘా న్యూస్):

జర్నలిస్టుల గొంతుకగా నిలబడతా

ఎమ్మెల్సీ అమెర్ అలీ ఖాన్

హైదరాబాద్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ఓ పత్రికా సంపాదకుడిగా జర్నలిస్టుల కష్ట సుఖాలపై తనకు ఎంతో అవగాహన ఉందని, చట్టసభలో వారి గొంతుకగా నిలబడతానని ఎమ్మెల్సి, సియాసత్ ఉర్దూ దినపత్రిక సంపాదకులు అమెర్ అలీ ఖాన్ భరోసా ఇచ్చారు. తెలంగాణ శాసన మండలి సభ్యులుగా ఇటీవల ఆయన బాధ్యతలు చేపట్టిన సందర్భంలో బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పొన్నాపురంలో ముగిసిన...

తితిదే ధార్మిక ప్రవచనాలు

డాక్టర్ మల్లు వేంకటరెడ్డి

నంద్యాల, ఆగస్టు 24 (నిఘా న్యూస్): గత ఐదు రోజులుగా నంద్యాల పట్టణం, పొన్నాపురం ఎస్సీ కాలనీలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ప్రతి రోజూ ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కాల్వ రమేష్, కంభగౌని తిరుమల గౌడ్, పసుపుల రామ నర్సింహులు, అర్చకులు మన్యం మహేష్, బరాబరి లింగేశ్వరరావు, వెంకటరావు, నాగిళ్ల హరిబాబు, పామయ్య, జంగా లక్ష్మీకాంత్, పి.వెంకట జానకయ్య భజన గురువు నాగిళ్ళ ఆదిశేషమ్మ, చిట్టి నరసింహులు, పి.సుభద్రమ్మ, గాయిత్రి, ఎన్. లక్ష్మీదేవితో పాటు భక్త సమాజం పాల్గొన్నారు.

అలరించిన శ్రీకృష్ణ లీలామృతం

ఉప్పల్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆర్ కే ఎస్ కళానిలయంలో నాట్య గురువులు సుందరి రవి చంద్ర శిష్య బృందంచే భరతనాట్య ప్రదర్శనలో శ్రీ కృష్ణ లీలామృతం నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. సతులాల, శ్రీ కృష్ణ జననం,డోలాయ్చల, చిన్ని కృష్ణ, కృష్ణుడు వెన్న దొంగతనం చేయడం, మట్టి ఉట్టి కొట్టటం, కళింగ నర్తనం, గోపిక వస్త్రాపహరణం, గోవర్ధన గిరిధారి, గంధము పూయరుగా, స్వాగతమ్ కృష్ణ, రాసలీల, వర్ణం, గీతోపదేశం మొదలైన ఘట్టాలను నృత్యాభినయంతో కళాకారులు చక్కని ప్రదర్శన ఇచ్చారు. గాత్రం మంథా శ్రీనివాస్, నట్టువాంగం సుందరి రవి చంద్ర, మృదంగం శ్రీధరాచార్య, వయోలిన్ అనిల్ కుమార్, ఫ్లూట్ శ్రీ శేషం రమణలు సహకరించారు.

కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా గరిక సుధాకర్

రామంతాపూర్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా రామంతపూర్ కు చెందిన గరిక సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ శనివారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గరిక సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట కోసం తన వంతు కృషి చేస్తానని బీసీల అందరిని ఐక్యంగా చేయడానికి అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు. నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి కృషి చేస్తానన్నారు.

ఘనంగా ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ

కోరుకొండ, ఆగస్టు 24 (నిఘా న్యూస్): కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో స్థానిక శివశక్తి ఆధ్యాత్మిక క్షేత్ర ప్రాంగణంలో ఉద్యాన శాఖ తూర్పుగోదావరి జిల్లా పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజానగరం శాసనసభ్యులు శ్రీబత్తుల బలరామ కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం మన ప్రాంతంలో ఏర్పాటు చేసిన వారిని అభినందిస్తున్నానని ఇప్పుడు నియోజవర్గం 12 వేల ఐదు వందల ఎకరాలు ఆయిల్ ఫామ్ తోటలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.సుజాతకుమారి పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ అసోసియేట్ జనరల్ మేనేజర్ పట్టాభిరామిరెడ్డి, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రకాష్ గాదరాడ సర్పంచ్ కాంతరావు, గాదరాడ ఎంపీటీసీ బలిరెడ్డి రాజు బత్తుల వెంకటలక్ష్మి ఆయిల్ పామ్ రైతు సంఘం అధ్యక్షులు పి.వి.వి.సత్యనారాయణ ఆయిల్ పామ్ రైతు సంఘం సెక్రటరీ, ఎం.గంగాధర్ దాసరి తమన్న దొర టీ.గంగబాబు కోరుకొండ ఉద్యాన అధికారి పి.రిని అధిక సంఖ్యలో రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు పామాయిల్ అధికారులు పాల్గొన్నారు.

అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

21వ వార్డులో పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్

సూర్యాపేట, ఆగస్టు 24 (నిఘా న్యూస్): వర్షాకాలం దృష్ట్యా ప్రజల ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి అంటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ అన్నారు. శనివారం సూర్యాపేట 21 వ వార్డులో డెంగీ పాజిటివ్ వచ్చిన గృహాన్ని సందర్శించి తగిన జాగ్రత్తలు సూచించారు. దోమల ద్వారా మలేరియా, డెంగీ, చీకున్ గున్యా బోధకాలు, మెదడు వాపు వ్యాధులు వ్యాపిస్తున్నాయి అని అన్నారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, వాడిన కొబ్బరి బోండాలు, గాబులు, తోట్లు వాడకుండా ఉన్నా ఎయిర్ కూలర్లలో నీరు నిలువ ఉండడం వలన ఆ నీటిలో దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతున్నాయాన్నారు.అక్కడ పరిసరాలు, డ్రైనేజీ లు పరిశీలించి సిబ్బందిని అడిగి తగిన సూచనలు చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి లో అన్ని ఏరియా లో దోమల నివారణకు చర్యలు తుసుకున్నట్లు తెలిపారు, దోమల నివారణకు డ్రైనేజీ ల లోచేస్తున్న దోమల మందు టేమిఫోస్ స్ప్రేయింగ్ ను పరిశీలించారు. అయన వెంట మలేరియా సబ్ యూనిట్ ఆఫిసర్ శ్రీనివాసరాజు సానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్, ఇతర వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జక్కంపూడి రాజాకు అభినందనల వెల్లువ

కోరుకొండ, ఆగస్టు 24 (నిఘా న్యూస్): వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియ మితులైన మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజాకు రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ శనివారం అభినందించారు. సరైన సమయంలో సరైన బాధ్యతలు అప్పగించినట్టుగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం చేసేందుకు ప్రజాపక్షాన పార్టీని పునరంకితం చేసేందుకు జక్కంపూడి రాజా సమర్థవంతమైన సేవలు అందిస్తూ యువజన విభాగం పటిష్టవంతానికి నాయకత్వాన్ని అందిస్తారని డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక అభినందించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా ఆయన సతీమణి డాక్టర్ జక్కంపూడి రాజశ్రీని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజాకు శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక,మైనార్టీ సెల్ ఆరిఫ్, ఇన్నీసు పేట అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గుత్తుల భాస్కర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నూతి మల్లయ్య

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల అసోషియేషన్

ధర్మపురి ఆగస్టు 24(నిఘా న్యూస్): ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల అసోషియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీలో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాయులు నూతి మల్లయ్య ఎంపికయ్యారు. అసోషియేషన్ రాష్ట్ర ఆడహాక్ కమిటీ అధ్యక్షులు మురళి నియామక పత్రం పంపించారు. ఉపాధ్యాయ సంఘాలలో చురుగ్గా పనిచేసి ఉపాధ్యాయ సమస్యలపై అనేక కార్యక్రమాలను విజయవంతం చేయుటకు కృషి చేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఆడహాక్ కమిటిలోకి తీసుకున్నామని తెలిపారు.వీరి ఆధ్వర్యంలో పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలలో సంఘ విస్తరణ చేయుటకై ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు నూతి మల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

అధికారుల నిర్లక్యం వల్లే పరిశ్రమలో ప్రమాదాలు

ఆర్.పి.ఐ (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వర ప్రసాద్

గోకవరం, ఆగష్టు 24 (నిఘా న్యూస్): యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం వల్లే అనకాపల్లి జిల్లా, అచ్చుతాపురం సేజ్ లో ఏసైంటి ఫార్మ కంపెనీలో 17 మంది దుర్మరణానికి, 34 మంది క్షత గాత్రులు కావడానికి కారణం అన్నారు. ఆర్పిఐ (అంబేద్కర్)రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వర ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.బాలకృష్ణ, ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు డాక్టర్ గణపతి, న్యాయవాది కె.వి.వి.ప్రసాదరావు, నాయకులు, మోహన్ రావు, హరిబాబు సంపత్ కుమార్ల బృందం సెజ్ ప్రాంతంలోని సంఘటన స్థలాన్ని పరిశీలించి, అనకాపల్లి ఉష ప్రైమ్ ఆసుపత్రిలోకి చికిత్స పొందుతున్న 17 మంది బాధితులను పరామర్శించి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లు కలిసి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశాఖపట్నం వెళ్లి మెడ్ కోవర్లో ఐసీయు లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగామీడియాతో పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ, పరిశ్రమల్లో తరచుగా జరుగుతున్న ప్రమాదాలు పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం లాభాలను, అధికారులు లంచాలను ఆశించి, కార్మికుల భద్రత, వారి ప్రాణాలకు రక్షణ వహించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అందువల్లే తరచుగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు అనంతవైపుల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని, ప్రమాదం జరిగిన తర్వాత ఎక్స్గ్రేషియా చెల్లించి, చేతులు దులుపుకోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని వారు సూచించారు.

ఏకశిల పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఎర్రవల్లి/ఇటిక్యాల, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ఎర్రవల్లి మండల పరిధిలోని ఏకశీల ఇంటర్నేషనల్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపికలు చిన్ని చిన్ని కృష్ణులు చిన్నారులు చూడ ముచ్చటగా కనిపించారు. గోపికలు కృష్ణులు కలిసి అట పాటలతో ప్రదర్శించారు. శ్రీ కృష్ణుడు అష్టమిని ఎంతో సంతోషంగా జరుపు కుంటామని. చిన్నారులకు, ఉపాధ్యాయులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి. స్కూల్ ఇంచార్జి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

గడ్డి మందు పని చేయలేదని.. దుకాణం ముందు రైతు నిరసన

తూప్రాన్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): నాలుగు ఎకరాల పొలంలో వరి నాటు వేసుకున్న రైతు గడ్డి మందు పొలములో చల్లడం కోసం ఒక ఫర్టిలైజర్ షాప్ లో కొనుగోలు చేశారు. చల్లిన పిదప తీరా గమనిస్తే తనకి నకిలీ మందు ఇచ్చారని ఓ రైతు ఫర్టిలైజర్ దుకాణం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సంఘటన మెదక్ జిల్లాలోని తూప్రాన్ లో చోటు చేసుకుంది. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ అనే రైతు గత నెల 29న తూప్రాన్ పట్టణ కేంద్రంలో నటరాజ్ ట్రేడర్స్ లో నాలుగు ఎకరాలకు గాను 5600 రూపాయల విలువ చేసే గడ్డి మందు కొనుగోలు చేశానని తీరా గడ్డి మందు పొలంలో చల్లగా పనిచేయక పోవడంతో ఈ విషయమై షాపు యజమానికి, తూప్రాన్ వెల్దుర్తి మండల అగ్రికల్చర్ అధికారులకు ఫిర్యాదు చేశానని కాని వారు పట్టించుకోక పోవడంతో శనివారం నటరాజ్ ట్రేడర్స్ దుకాణం ముందు కూర్చొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో షాపు యజమాని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకోమని ఎవరికి భయపడేది లేదని అంతేకాక తనపై దురుసుగా ప్రవర్తించాడు. దీంతో నటరాజ్ ట్రేడర్స్ యజమానిపై సంబంధిత రైతు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

ఓటర్ల జాబితాలో సవరణలు చేసుకోండి

ఇల్లందు, ఆగస్టు 24 (నిఘా న్యూస్): రాష్ట్రంలో దసరా తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున ముందస్తుగా ఓటర్ల సవరణ సమాలోచన చేస్తున్న దానిలో భాగంగా, అధికారుల ఆదేశాల మేరకు ఓటర్ల సవరణలు చేసేందుకు ఎన్నికల సంఘం ఓటర్లకు అవకాశాన్ని కల్పించిందని పంచాయతీ కార్యదర్శి గుంటి తిరుపతిరావు శనివారం బాలాజీ నగర్ పంచాయతీలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో పంచాయతీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాల సవరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్. మాజీ సర్పంచ్. మాజీ ఎంపీటీసీ. మాజీ వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చాతుర్మాస్య వ్రతమునకు.. పది బస్తాల బియ్యం అందజేత

గోకవరం, ఆగస్టు 24 (నిఘా న్యూస్): గోకవరం స్థానిక గీతా మందిరము నందు సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టువంటి చాతుర్మాస్య వ్రతంలో భాగంగా నాలుగు నెలల పాటు ప్రతిరోజు నిర్విరామం గా జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి గోకవరం వాస్తవ్యులు శ్రీలక్ష్మీ సాయి జ్యువెలర్స్ అధినేత పట్నాల నాగేంద్ర వారి మాతృమూర్తి స్వర్గీయ పట్నాల పద్మావతి జ్ఞాపకార్థం పది బస్తాల బియ్యం అందజేసినారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ఉపాధ్యక్షులు అక్షింతల రాజా ప్రధాన కార్యదర్శి దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ సమితి నిర్వహిస్తున్న అనేక ధార్మిక సామాజిక కార్యక్రమాలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తున్న మహాదాత చిరంజీవి నాగేంద్రకు సమితి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

భూముల రికార్డుల కోసం ప్రభుత్వం కొత్త చట్టం

మేడ్చల్ జిల్లాలో అభిప్రాయ సేకరణ కోసం కలెక్టర్ సమావేశం

మేడ్చల్, కలెక్టరేట్ 24 (నిఘా న్యూస్): రాష్ట్రప్రభుత్వం ధరణి సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024 రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024 ముసాయిదా పై చర్చ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1971 లో ఆర్ఓఆర్ చట్టం వచ్చింది, 1989 నుండిఈ ఇదే చట్ట ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2020 వరకు కూడా ఈ చట్ట ప్రకారం రెవెన్యూ శాఖ వ్యవహరించిందన్నారు. కోర్టులలో కూడా ఈ చట్ట నిబంధనల మేరకు కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. అక్టోబరు 2020 నుండి ధరణి పోర్టల్ ద్వరా ఆన్ లైన్ ద్వారా అప్ డేషన్ చేయడమైందన్నారు. ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన వెంటానే జాప్యం లేకుండా పాసుపుస్తకం అందించేవారని, కాని కోన్ని సమస్యలు ఎదుర్కోవడం జరిగిందన్నారు. తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024 రూపొందించడానికి గాను రాష్ట్రమంతటా అభిప్రాయ సేకరణ జరిపించాలని ప్రభుత్వం ఆదేశించినందున, అందులో భాగంగా ఏర్పాటు చేసిన చర్చా

కార్యక్రమంలో రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, నల్సార్ యూనివర్సిటి ప్రొఫెసిర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు తెలంగాణ హక్కుల రికార్డుల చట్టం 2024 బిల్లులోని అంశాలపై సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ కోరారు. డా.జి.మల్లీకార్జున్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నల్సార్ యూనివర్సిటి మాట్లాడుతూ భూ సంస్కరణలలో పట్వారీ సిస్టం చాలా పాతది, చాలా ఖచ్చితమైనది, ఈ పద్ధతిలో చిన్న చిన్న పొరపాటు లు తప్ప ఇబ్బందులు ఎక్కువగా ఉండేవి కావని తెలుస్తున్నది. రవీంద్రబాబు, రిటైర్డ్ డిప్యూటి కలెక్టరు తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ గ్రామస్థాయిలలో ఐఆర్ఓ వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని, గ్రామాలలో జరిగే చిన్న చిన్న భూ సమస్యలను విఆర్ఓలు తహాసీల్దారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారన్నారు. మ్యూటేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. పి.అశ్విన్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నల్సార్ యూనివర్సిటి మాట్లాడుతూ చట్టాలను రూపొందించేప్పుడు స్పష్టమైన ఆదేశాలను పొందుపరచాలన్నారు. చట్టం తయారు చేసే వారికి చట్టం అమలు చేసేవారికి గ్యాప్ రాకుండా

ఉండాలన్నారు. ఎవరి కోసం చట్టాలు రూపొందిస్తున్నామో వారికి ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ తగాదాలు కోర్టులలో పరిష్కారానికి చాలా కాలం పడుతుందని భూ సంస్కరణలకు సంబంధించి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలన్నారు. అందులో జడ్జి,రెవెన్యూ ఉన్నతాధికారులను కమిటీలుగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ఉచితంగా సలహాలు, సూచనలు అందించేందు కస్టమర్ కేర్ సర్వీసును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మోహన్, ఆర్డిఓలు, తహాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు కఠినచట్టాలు చేయాలి

ఉద్యోగ సంఘాలు, జేఏసీ నాయకులు

నరసరావుపేట, ఆగస్టు 24 (నిఘా న్యూస్): పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక ఏంజెల్ టాకీస్ ధర్నా చౌక్ వద్ద నుండి పట్టణ ప్రధాన వీధుల్లో ఉద్యోగ సంఘాలు మరియు జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ బొమ్మ దగ్గర మానవ హారం ఏర్పాటు చేశారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై చోటు చేసుకున్న హత్యాచారాన్ని ఖండిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట రీజనల్ కార్యాలయం ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్త్రీలను పూజించే దేశంలోనే స్త్రీల పై ఘోరమైన అత్యాచారాలు, హత్యలు చోటు చేసుకోవటం ఆందోళనకరమని, మహిళల భద్రతకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకు రావటంతో పాటు చట్టాలను పక్కాగా అమలు చేయాలని నాయకులు పేర్కొన్నారు. వైద్యురాలిని హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట మహిళా కార్యదర్శి చంద్రవల్లి, యూనియన్ బ్యాంక్ రీజనల్ కార్యదర్శి శ్రీను నాయక్, ఆఫీసర్ ఫెడరేషన్ కార్యదర్శి రాముడు, సమైక్యా ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె.జిలాని మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు సాగాలి

దోర్నకల్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మనిషి జీవితంలో చదువు చాలా గొప్పదని ప్రతి విద్యార్థి పట్టుదలతో కృషితో చదవాలని జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ నిర్వహకులు గండి సీతారాం అన్నారు. శనివారం మండలంలోని వెన్నారం గ్రామ ఎంపీయుపి ఎస్ పాఠశాలలో జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ 11వ వార్షికోత్సవం సందర్భంగా 100 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టేషనరీ సామాగ్రి వ్యవస్థాప అధ్యక్షుడు గండి సీతారాం పంపిణీ చేసి ఉపాధ్యాయులు విద్యార్థుల తో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ చిన్ననాటి నుండి చదువుపై ఆటలపై శ్రద్ధ వహించి ఉన్నంతమైన చదువులు చదవాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉత్తమ ఉపాధ్యాయులకే విద్యా బోధన అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న ప్రధానోపాధ్యాయులు బి సురేష్, నరసింహారావు, నోడల్ ఆఫీసర్ లక్ష్మ, ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, కవిత, సక్రాం, వివేక్, రాములు, గౌస్య, హాజర, వెంకటేశ్వర్లు పిట్టల సర్వేశ్ వంకాయల పాటి రామారావు. రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రీ నగర్, శ్రీ చైతన్య స్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలు ధరించి ఊయలలో ఊగుతూ, ఉట్టి కొడుతూ, నృత్యాలు చేస్తూ చూపరులను అలరించారు. చిన్న పిల్లల ఆటపాటలు, వారు చేసిన అల్లరి అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

-బాలాపూర్, ఆగస్టు 24 (నిఘా న్యూస్):

విద్యార్థులు తెలుగులో పట్టు సాధించాలి

భైంసా, ఆగస్టు 24 (నిఘా న్యూస్): చుచుంద్ మండల ప్రాథమిక పాఠశాలకు రూమ్ టు రీడ్ లిటరసీ సంధానకర్త సయీద హాసన్ తెలుగు సబ్జెక్టు కు సంబంధించిన వికాసం పేరుతో ముద్రించిన ప్రత్యేక పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు చదవడం రాయడంలో నైపుణ్యం సాధించే విధంగా ఈ పుస్తకాలు దోహదపడతాయని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఇందులో ఉపాధ్యాయులు పండరి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం దక్కిన ప్రాణాలు

సూర్యాపేట, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మునగాల మండలం మాధవరం గ్రామం శివారులో హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం. హైదరాబాద్ నుండి విజయవాడకు అతివేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళ్లే దారివైపు పల్టీ కొట్టడంతో ఇద్దరికీ స్వల్ప గాయాలు తగిలాయి. విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే మార్గంలో ఎలాంటి వాహనాలు లేక పోవడంతో భారీ ప్రమాదం తప్పింది. వెంటనే స్పందించిన జర్నలిస్టు మల్లికార్జున్, ఉపాధ్యాయుడు శేఖర్ స్థానికులు క్షతగాత్రులను బయటికి తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్-2024 ప్రారంభం

హైదరాబాద్, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్–2024 సీజన్‌లో భాగంగా చెన్నై నడిబొడ్డున స్ట్రీట్ సర్క్యూట్‌లో దేశంలోనే మొట్ట మొదటి నైట్ రేస్‌ను నిర్వహించ బోతునన్నట్లు ఆర్‌పీపీఎల్ చైర్మన్, ఎండీ అఖిలేష్ రెడ్డి శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేసింగ్ ప్రమోషన్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఆర్‌పీపీఎల్) ప్రమోట్ చేస్తున్న ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్(ఐఆర్ఎల్)–2024 తొలి రౌండ్ ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ రేసర్లతో ఆదివారం జరగనుందని తెలిపారు. భారత రేసింగ్ చరిత్రలో ఇది చాలా పెద్ద ముందడుగు అని అభిప్రాయపడ్డారు. ఈ సీజన్‌లో దేశ, విదేశాల నుంచి అగ్రశ్రేణి రేసర్లు బరిలో ఉన్నారని, వచ్చే ఏడాది జట్ల సంఖ్యను విస్తరిస్తామని తెలిపారు.

డీసీసీబీ చైర్మన్ ను సన్మానించిన పెబ్బేరు నేతలు

పెబ్బేరు, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ఉమ్మడి పాలమూరు జిల్లాకు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన డిసీసీబీ చైర్మన్ మామిళ్ల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డిని శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఐఓ

అడ్డగూడూర్, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా డీఐఓ డాక్టర్ రామకృష్ణ శనివారం అడ్డుగూడూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో, హెల్త్ సెంటర్ లోని లోజిస్టికల్ సదుపాయాలు, ఐఎల్ఆర్ ను సమీక్షించి, వ్యాక్సిన్ లాజిస్టిక్ ఫైల్స్ ను పరిశీలించారు. అలాగే, ఆయన వ్యాక్సిన్ నిల్వ స్థాయిలను తనిఖీ చేసి,ఎమ్‌సిహెచ్ ఇమ్యూనైజేషన్ డేటాను ఆన్‌లైన్‌లో సమీక్షించి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. వైద్య అధికారి డాక్టర్ జి.ప్రవీణ్ కుమార్ కి, అన్ని రికార్డులను ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో సమయానికి నవీకరించేందుకు సూచించారు.లక్ష్యాలకు అనుగుణంగా అన్ని పారామీటర్లు మెరుగుపరచాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఫార్మసీని కూడా తనిఖీ చేసి, అక్కడి సిబ్బందితో మాట్లాడారు.

సోమనాథ్ మృతి పట్ల ప్రముఖుల సంతాపం

హైదరాబాద్, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర సలహాదారులు, వ్యవస్థాపక కార్యదర్శి, ప్రముఖ ఆర్య సమాజ్ సుల్తాన్ బజార్ సంఘకర్త సోమనాథ్ శర్మ ఆర్య(65) మృతి పట్ల టిసిసి, తెలంగాణ మేధావుల ఫోరం కార్యవర్గ సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, హైకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ చంద్రయ్య, జస్టిస్ చంద్రకుమార్, జస్టిస్ వామన్ రావు, గోషమాయిల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ఓయూ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ ధర్మతేజ ఆర్య, సంస్కృత విభాగం హెడ్, హెచ్.ఓ.డి ప్రొ.విద్యానంద ఆర్య, ఫ్రీడమ్ ఫైటర్ గంగారాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తురామ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లైన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఫార్మా మృతులకు వైసిపి సాయం లక్ష: బోత్స

విశాఖపట్నం, ఆగస్టు 24 (నిఘా న్యూస్): అచ్యుతాపురం సెజ్ లోని ఫార్మాలో ఎస్సెన్షియ ఫార్మా లో బ్లాస్ట్ బాధితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్థికంగా అండగా నిలుస్తుందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ శనివారం విశాఖలో ప్రకటించారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున, గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక్కొక్కరికి లక్ష చొప్పున పార్టీ నుంచి సహాయం చేస్తామని ఆయన వెల్లడించారు. పార్టీ నాయకులు సహాయాన్ని అందజేస్తారన్నారు.

సంతానలేమితో దిగులు వద్దు..

ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సాయి శరణ్య

తాండూరు, ఆగస్టు 24 (నిఘా న్యూస్): వివాహమైన మహిళలకు రెండు సంవత్సరాలు, అంతకంటే అధిక సంవత్సరాల వరకు సంతానం కలగకపోతే వైద్య పరిభాషలో ఇన్ ఫెర్టిలిటీ అంటారని ప్రసుతి వైద్య నిపుణులు డాక్టర్ సాయి శరణ్య వెల్లడించారు. మహిళలకు సంతానోత్పత్తి కలగకపోతే దిగులు చెందొద్దని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో ప్రసూతి వైద్య నిపుణులు గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు గర్భాధారణ పొందకపోతే భార్యాభర్తలు ఇద్దరిలో లోపం ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలని పునరుద్ఘాటించారు. భార్యాభర్తలు ఇద్దరు కలిసి ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. తద్వారా ఇద్దరికీ తగు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఎవరి లో లోపం ఉన్న కానీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని భరోసా కల్పించారు. డాక్టర్ల సూచనలు పాటిస్తే సంతానం కలిగే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. సంతానం కలగక పోవడానికి తదితర కారణాలు తెలిపారు. మగవారిలో జన్యుపరమైన రుగ్మత, అధిక బరువుతో ఉండడం, క్షయ వ్యాధి, మధుమేహ వ్యాధి, అధిక రక్తపోటు, అధిక ఆల్కహాల్ తీసుకోవడం, వృషణాల సమస్య, అధిక ధూమపానం, రేడియేషన్ ప్రభావంలో అధికంగా జీవనం గడపడం, దీర్ఘకాలికంగా ఔషధాలు వాడడం, థైరాయిడ్ సమస్య, హార్మోన్ల సమస్యలు మగవారిలో కలిగే తదితర కారణాలు తెలిపారు. మహిళలు అధునాతనమైన జీవనశైలికి అలవాటు పడి, కొందరు మహిళలు ఇంటి భోజనం మర్చిపోవడం బాధాకరమైన విషయం అని పేర్కొన్నారు. బేకరీ ఆహార పదార్థాలకు అలవాటు పడడం, వివిధ కుటుంబ సమస్యల వలన ఒత్తిడికి గురి కావడం, అదేవిధంగా హడావిడి జీవితంలో ఒత్తిడికి గురి కావడం, 30 సంవత్సరాలు పైబడిన అనంతరం వివాహం

చేసుకోవడం ఒక కారణం అని తెలిపారు. గర్భాశయ సమస్యలు, పి. సి. ఓ. డి సమస్య, తదితర అనారోగ్య సమస్యలు ఉన్న భార్యాభర్తలకు సంతానోత్పత్తి సమస్య ఏర్పడుతుందని సూచించారు. ఆరోగ్య నియమావళిలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంట్లో వండిన పోషక విలువలు కలిగిన ఆహారం, సమయానుసారంగా, సమతుల్యంగా భుజించడం అలవర్చుకోవాలని సూచించారు, ప్రతిరోజు అరగంట వ్యాయామం చేయడం, ఒత్తిడికి గురికాకుండా ఉండడం, సరైన వయసులో వివాహం చేసుకోవడం, అనారోగ్య సమస్యలు ఏర్పడిన వెంటనే డాక్టర్లను సంప్రదించడం తదితర ఆరోగ్య నియమాలు పాటిస్తే సహజ సిద్ధంగానే సంతాన ఉత్పత్తి జరుగుతుందని విశ్వాసం కల్పించారు. వంశ పారంపర్యంగా, జన్యుపరంగా అనారోగ్య సమస్య ఉన్నవారికి ఆధునాతన వైద్యంతో (ఐ.యు. ఐ), (ఐ. వి. ఎఫ్) వైద్య పద్ధతిన సంతానం పొందవచ్చునని వివరించారు.

బతుకమ్మ కుంట పునరుద్ధరణపై ఆశలు

- సుదీర్ఘ పోరాటం చేస్తున్న వి.హనుమంతరావు
- కూల్చివేతలకు సిద్ధమైన రంగం..?
- ఆశగా ఎదురు చూస్తున్న అంబర్ పేట గ్రామస్తులు

అంబర్ పేట, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): అంబర్ పేట బతుకమ్మ కుంట పునరుద్ధరణ కోసం సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ వి. హనుమంత రావు గత కొన్నేళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్నారు.అంబర్ పేట గ్రామ శివారులో రెవెన్యూ లెక్కల ప్రకారం ఆరు ఎకరాల స్థలంలో బతుకమ్మ కుంట విస్తరించి ఉండేది. గత కొన్ని దశాబ్దాలుగా దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంబర్ పేట ఆడపడుచులు అందమైన పువ్వులతో పేర్చిన బతుకమ్మలను ఈ కుంటలో నిమజ్జనం చేసేవారు. దీంతో ఈ కుంటకు బతుకమ్మకుంటగా నామకరణం జరిగింది. అయితే రాను రాను ఆక్రమణల కారణంగా ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బతుకమ్మ కుంట కాస్తా నాలుగు ఎకరాలకు కూచించుకుపోయింది. ఆక్రమణలతో కుంటలో నీళ్లు కూడా కరువయ్యాయి. దీంతో అంబర్ పేట ఆడపడుచులు గత్యంతరం లేని పరిస్థితుల్లో అప్పటినుండి బతుకమ్మలను తమ ఇంటి వద్ద డ్రమ్ముల్లో నీళ్లు పెట్టి నిమజ్జనం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో అంబర్ పేట గ్రామ నివాసి అయిన మాజీ ఎంపీ వి.హనుమంతరావు బతుకమ్మ కుంట అక్రమణాలపై పోరాటానికి శ్రీకారం చుట్టారు. మంత్రిగా, ఎఐసిసి కార్యదర్శిగా, ఎంపిగా విహెచ్ బతుకమ్మ కుంట ఆక్రమణలపై అప్పటి ముఖ్యమంత్రులు, మంత్రులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కుంటలోని ఆక్రమణలు తొలగించి బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన విహెచ్ పోరాటాన్ని ఉధృతం చేశారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ కోసం వీహెచ్ చేస్తున్న పోరాటానికి స్పందించిన అప్పటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి దివంగత కోనేరు రంగారావు, అప్పటి మంత్రులు బతుకమ్మ కుంటను సందర్శించి కుంట పునరుద్ధరణ పై హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుంట రక్షణ కోసం రూ. 85 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో రెవెన్యూ అధికారులు రిటర్నింగ్ వాల్ ను నిర్మించారు. కానీ కుంట చుట్టుపక్కల అక్రమణాలను మాత్రం రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తొలగించలేదు. ఈ క్రమంలోనే గ్రేటర్ హైదరాబాద్ లో ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటల పునరుద్ధరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రా ఏర్పాటుపై సర్వత్ర హర్షాతీరేకం వ్యక్తం అయింది. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విహెచ్ ఈనెల 20వ తేదీన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి బతుకమ్మ కుంట అక్రమణాలపై వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ 21వ తేదీ రోజు బతుకమ్మ కుంటను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ విహెచ్, ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిత్ రెడ్డిలు వచ్చే బతుకమ్మ కుంట నాటికి మహిళలు బతుకమ్మ ఆడిందుకు వీలుగా అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధ రించాలని హైడ్రా కమిషనర్ ను కోరారు. కుంట చుట్టుపక్కల ఆక్రమణలను తొలగించి బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం తీసుకురావాలని వారు కోరారు. వివరాలు తెలుసుకున్న కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంట చుట్టు పక్కల సర్వే చేయించి అక్రమణాలను గుర్తిస్తామని తెలిపారు. కుంటను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కొడంగల్ సమస్యలపై కలెక్టర్ సమీక్ష

నారాయణపేట, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణిక్ రాజ్ (ఐఏఎస్) అన్నారు. శనివారం కొడంగల్ లోని కడ కార్యాలయంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణపేట, వికారాబాద్, ఎస్పీలు, అదనపు కలెక్టర్ లతో గ్రీవెన్స్ పై సమీక్ష నిర్వహించి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని గ్రీవెన్స్ వచ్చాయని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. చార్ట్ ప్రకారం జవాబు ఇవ్వాలని టైం ప్రకారం పనులు చేయాలని సూచించారు. వారానికి మూడు రోజులు జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. టీ హబ్ ద్వారా ఎన్ని టెస్టులు చేశారని డీఎం అండ్ హెచ్ఓ ను ప్రశ్నించారు. అలాగే విద్యుత్ శాఖలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు.

బిఎన్ఆర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

మేడ్చల్, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని బి ఎన్ ఆర్ పాఠశాలలో చిన్నారుల చేత కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారులు వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నారులు గీతాలను ఆలపిస్తూ వాటికి నృత్యం చేస్తూ ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

యువ మోర్చా కార్యవర్గ సభ్యునిగా రాగం అర్జున్

మేడ్చల్, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన భారతీయ యువమోర్చా రాష్ట్ర కమిటీలో కార్యవర్గ సభ్యుడుగా రాగం అర్జున్ ఎన్నుకోబడిన సందర్భంగా బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, మున్సిపాలిటీ,మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

పేదలకు నిస్వార్థంగా సేవ చేస్తాను

డా.గుడ్ల వినయ్

బాలాపూర్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ కు చెందిన గుడ్ల దేవయ్య, స్వరూప లా కుమారుడు డా. గుడ్ల వినయ్ కుమార్ అల్ ఇండియా మెడికల్ పి.జి.లో 13వేల ర్యాంక్ సాధించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాదు లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో సీటు వస్తదని ఆశభావం వ్యక్తం చేశారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ నా తల్లిదండ్రుల ప్రొత్సహం కుటుంబ సభ్యుల సహకారంతో ఈ స్థాయి కి వచ్చాను అని అన్నారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసినట్లు తెలిపారు. కష్టపడి పీజీ కూడా పూర్తి చేశానని తెలిపారు. తల్లిదండ్రుల ఆశీస్సులతో పేద ప్రజలకు సేవ చేయాలని, భవిష్యత్తులో పెద్ద పేరు సంపాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

బ్రిలియంట్ లో కృష్ణాష్టమి వేడుకలు

రామడుగు, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని రామడుగు మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు శ్రీ కృష్ణ గోపికల వేష ధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఉత్సాహంతో ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్, ఉపాధ్యాయునిలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలపై జాతీయ సదస్సు

గోకవరం, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ఆధునిక ఆచరణలో సాంప్రదాయ మూలికల కొత్త విధానాలు గురించి రెండవ రోజు ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాథరావు అధ్యక్షతన ఔషధ మొక్కల ఉపయోగాల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ అచ్యుత కుమార్, డాక్టర్ బాలకృష్ణయ్య, డాక్టర్ భానుకిరణ్ తృతీయ బి ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన చిత్రపటా ప్రదర్శన తిలకించుట జరిగిందని వైస్ ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ వర్క్ షాప్ ని ఉద్దేశించి బాలకృష్ణ మాట్లాడుతూ పురాతన ఆయుర్వేద పద్ధతిలో ఉపయోగించే గానుగ నూనెతో మర్దన, తులసితో జలుబు దగ్గు నివారణ మార్గాలు, కొబ్బరి నూనెతో ఆయిల్ పుల్లింగ్ మొదలగు విషయాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ముగ్గురు ఆచార్యులను ఆదర్శ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన చిత్రపటాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులకు గాను స్వర్ణ రజత కాంస్య పథకాలను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఉపాధ్యాయ బృందం కామేష్ ప్రేమ్ కుమార్ డాక్టర్ పైడిరాజు విజయ్ కుమార్, డాక్టర్ గణేష్, వలస రెడ్డి నవీన్ సంకీర్తన భార్గవి దీప్తి రామలక్ష్మి దీపిక తదితరులు విద్యార్థులను అభినందించారు.

గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

ఉప్పల్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మల్కాజిగిరి డి పి ఈ ఓ సూచనల మేరకు మల్కాజిగిరి ఏఈఎస్ పర్యవేక్షణలో శనివారం సాయంత్రం ఉప్పల్ ఉప్పల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఓంకార్ సిబ్బందితో కలిసి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తిని విచారించగా ఆంధ్రప్రదేశ్ సీలేరు బార్డర్‌లో నుంచి అక్రమంగా గంజాయి తీసుక వచ్చి హైదారాబాద్‌లో ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతంలో అమ్మకానికి తీసుక వస్తున్న గోదావరిఖని పెద్దపల్లికి చెందిన గుండేటి మహర్షి వద్ద 2.190 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని విచారించగా అతను ఆంధ్ర ప్రదేశ్ సిలేరు నుండి కిలోకు మూడు వేల చొప్పున ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. దానిని చిన్న ప్యాకెట్లుగా చేసి అవసరమైన వారికి విక్రయించి లాభం పొందుతున్నాడు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ కేసు చేదించిన వారిలో ఉప్పల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. ఓంకార్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాసులు, పి. నరేష్ రెడ్డి,ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ మేరకు ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

కమాండ్ కంట్రోల్ పనులపై సమీక్ష

స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య

తిరుపతి, అగస్ట్ 24 (నిఘా న్యూస్): తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సమీక్షించారు. శనివారం స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజినీరింగ్, ఏఈకామ్, కాంట్రాక్టు ప్రతినిధులతో నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు ఇప్పటికే ఆలస్యం అవుతున్నదని, త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ ఐ ట్రిపుల్ సి ప్రాజెక్ట్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరగనుందని అన్నారు. పర్యవేక్షణ లోపంతోనే పనులు ఆలస్యం అవుతున్నాయని అన్నారు. అధికారులు, నిర్మాణ నిర్వాహకులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా చేయాలని అన్నారు. పనుల్లో జాప్యం జరగకుండా అనుకున్న మేర పనుల పూర్తి చేయాలన్నారు. ఈ కేంద్రం ద్వారా నగరంలో భద్రత మరింత పెరుగుతుందని అన్నారు. అలాగే వాహనాల రాకపోకల నియంత్రణ, నగరంలో కాలుష్య నియంత్రణ, యూజర్ చార్జీల వసూళ్లు, అపరాధ రుసుము విధింపు వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారానే సాగించేందుకు వీలుంటుందని అన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రామకృష్ణ పాఠశాల లో కృష్ణాష్టమి వేడుకలు

లోకేశ్వరం, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మండల కేంద్రమైన లోకేశ్వరం లోని రామకృష్ణ పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు గోపిక, కృష్ణునిఅలంకరణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉట్టి వేడుకల్లో ఆనంద ఉత్సవాన్ని ప్రదర్శించి ఉట్టిని కొట్టారు. కృష్ణాష్టమి వేడుకలు చాలా విశిష్టమైన చరిత్ర గలదని శ్రీకృష్ణుని తల్లి ప్రేమకు నిర్వచనంగా ప్రేమ ఆప్యాయతకు ప్రతిబింబమని ప్రిన్సిపాల్ నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా లలిత సహస్ర నామ పారాయణం

గోకవరం, ఆగస్టు 24 (నిఘా న్యూస్): విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సంకల్పంతో స్థానిక దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం, మహిళా భక్తులు ఘనంగా నిర్వహించారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామనికి చెందిన మహిళ భక్తులు భక్తిశద్ధలతో పారాయణం చేస్తూ భజన చేపట్టారు. దేవి చౌక్ కనకదుర్గమ్మ అమ్మవారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకుని, ఎంతో సంకల్పంతో పారాయణం చేస్తున్న మహిళా భక్తులను అభినందించారు. ప్రతి దేవాలయాల్లో కూడా భజన కార్యక్రమాలు నిడంబరంగా జరగాలనే ఉద్దేశంతో ఆలయాల్లో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు కంబాల శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ పాల్గొన్నారు.

లక్ష్మమ్మ స్మారక విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

మేడ్చల్, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): మేడ్చల్ పట్టణంలోని లక్ష్మమ్మ స్మారక విద్యాలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్నారులు కృష్ణుని, గోపికమ్మల వేషధారణలతో తయారై పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొడుతూ ఆటలాడుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆచార సంప్రదాయాల గురించి తెలియజేస్తే భవిష్యత్తులో మంచి దారిలో వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస కళ్యాణం

బాలాపూర్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కటకం సుభాష్ నివాసంలో శ్రావణ శనివారం సందర్భంగా ఇంటింటా శ్రీనివాస కళ్యాణం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శ్రీనివాస కళ్యాణం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సంపత్ కుమార్ నేతృత్వంలో తిరునగరి నరేందర్ పౌరోహిత్యంలో శ్రీనివాస కళ్యాణం ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శాస్త్రోయుక్తంగా జరిగిన కళ్యాణ వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా, రాజు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

లివిద్యాశాఖ మంత్రి పోస్ట్ భర్తీ చేయాలని విజ్ఞప్తి

యాదగిరిగుట్ట, ఆగస్టు 24 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలను వలిగొండకు మార్చి సొంత భవనం నిర్మాణం చేయాలి. సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది, భువనగిరి పట్టణంలో శుక్రవారం ప్రారంభమై యాదగిరిగుట్ట మీదుగా పులిగిల్ల వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంలో విద్యార్థిని విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ లను అభివృద్ధి వైపు నడిపిస్తున్నమాని అని చెబుతున్న ప్రభుత్వాలు కపట ప్రేమలు చూపిస్తున్నా రన్నారు తెలంగాణ రాష్ట్రంలో మోడల్ స్కూల్ విద్యార్థులు తీవ్రమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే మోడల్ స్కూల్ లకు డీఈవోలు ఉన్నతాధికారులు సందర్శించి సమస్యలు పరిష్కరించాలన్నారు వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల బాలికల సంక్షేమ వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా మోడల్ స్కూల్ నుండి మండల కేంద్రం వరకు సిసి రోడ్ వేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వలిగొండ మండల పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలను వలిగొండకు మార్చి సొంత భవన నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పులిగిల్ల గ్రామ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేయాలన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాత్ర జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో కళాశాలలో గురుకులాలు తిరుగుతూ సమస్యల అధ్యయనం చేసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం రూపంలో అందజేసి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, ఉపాధ్యక్షులు వేముల నాగరాజు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, ఈర్ల రాహుల్ తీగుళ్ల శ్రీనివాస్ సైకిల్ యాత్ర బృంద సభ్యులు మండల నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్ మైసోల్ల నరేందర్ ఎండి ఫర్దిన్ అజిత్ మనోజ్ సాయి బంటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సు కార్యాలయంలో క్యాంటీన్ ప్రారంభం

టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

తిరుపతి, అగస్ట్ 24 (నిఘా న్యూస్): తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్) కార్యాలయం ఆవరణలో ఉద్యోగుల సంక్షేమార్థం వెల్ఫేర్ క్యాంటీన్ ను రెడ్ శాండల్ టాస్క్ ఫోర్సు ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపిఎస్.,టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.శ్రీనివాస్ సమక్షంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన టాస్క్ ఫోర్సు అధికారులు, ఆపరేషన్ సిబ్బందితో సమావేశమై ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ టీమ్స్ బాగా పని చేస్తున్నాయని, ఇందులో మరింత ముందుకు వెళ్లడానికి తీసుకోవాల్సిన అంశాలపై సూచనలు చేశారు. క్యాంటీన్ నిర్మాణంలో సహకరించిన సిబ్బంది, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అభినందించారు. అనంతరం ఎస్పీ శ్రీనివాస్ తో పాటు రైల్వే కోడూరు,కడప సబ్ డివిజన్ అధికారులతో ఆపరేషన్లు సమర్థవంతంగా నిర్వహించడం గురించి పలుసూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు డీఎస్పీ చెంచుబాబు, ఏసీఎఫ్ శ్రీనివాస్ ఆర్ఐ లు కే.సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు, కృపానంద, సీఐ సురేష్ కుమార్, ఎఫ్ ఆర్ ఓలు మురళీ కృష్ణ, ప్రేమ, ఆర్ఎస్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 27న..

క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరం

జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్

తాండూరు, ఆగస్టు 24 (నిఘా న్యూస్): తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని బషీరాబాద్ మండల పరిధిలోని నవలగా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని ప్రజలు, తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రజలు, యాలాల మండల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ కోరారు.ప్రజల ప్రయాణ సౌకర్యార్థం 102 వాహనాన్ని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మగవారికి ఓరల్ క్యాన్సర్ (నోటి క్యాన్సర్), మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. వ్యాధి నిర్ధారణ అయిన ప్రజలకు ప్రత్యేక వైద్య నిపుణులతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పైన సూచించిన క్యాన్సర్ వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మానవత సేవలు వినియోగించుకోండి

నేడు తిరుపతిలో నూతన కార్యవర్గం ఏర్పాటు

తిరుపతి, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చే ఏర్పాటు చేసే సామాజిక సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ రాళ్లపల్లి మాధవయ్య నాయుడు కన్వీనర్ నందప్ప భార్గవ, తాజా మాజీ అధ్యక్షులు సుకుమార్ రాజు, తాజా మాజీ కార్యదర్శి పద్మనాభం పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్. రామచంద్రారెడ్డి ఏర్పాటు చేసిన ఈ సంస్థలో రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది పైగా సభ్యులు ఉన్నారని 100కు పైగా మానవతా సేకలచే సామాజిక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా కష్ట సమయాలలో కనీసం ఒక కన్నీటి బొట్టు నైనా ఆపగలగాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మానవత సంస్థ ఉచితంగా బాడీ ఫ్రీజర్లను అంతిమ యాత్రకు ఉపయోగించే శాంతిరథంను ఏర్పాటు చేశామన్నారు.ఇదే కాక పర్యావరణ పరిరక్షణ రక్తదాన శిబిరం ఉచిత వైద్య శిబిరాలు ప్రతిపగలిగిన పేద విద్యార్థులకు అవార్డులు రివార్డులు అందించడంతోపాటు శాంతి ర్యాలీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా తిరుపతి శాఖకు బాడీ ఫ్రీజర్ లను బహూకరించిన రాళ్లపల్లి మాధవయ్య నాయుడు, డి హర్షవర్ధన్ రెడ్డిల ను ఈ సందర్భంగా సన్మానించనున్నట్లు తెలిపారు. నేడు తిరుపతి బైరాగ పట్టణంలోని కొండారెడ్డి రాయలసీమ కాలేజీ ప్రాంగణంలో మానవతా తిరుపతి శాఖ ప్రమాణ స్వీకారోత్సవానికి నగర ప్రజలు హాజరై విజయవంతం చేయాలని, మానవతా సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఎస్వీయూ క్యాంపస్ సెలక్షన్స్ లో 26మంది ఎంపిక

- సత్వా ఇన్ఫోటెక్ భాగస్వామ్యంతో ఉద్యోగ నియామక పత్రాలు అందజేత.
- ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించిన ఇన్చార్జి వీసీ ఆచార్య అప్పారావు రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు

తిరుపతి, అగస్ట్ 24 (నిఘా న్యూస్): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో(క్యాంపస్ సెలక్షన్స్) 26మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. శనివారం నాడు సత్వా ఇన్ఫోటెక్ ఆండ్ సదర్ లాండ్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఎస్వీ యూనివర్సిటీ ఈ ఎంపికలను చేపట్టింది. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఇన్చార్జి వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు నియామక పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ సంకల్పానికి అనుగుణంగా ఎస్వీయూ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే రెండు దశల్లో నియామకాల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. ఎస్వీయూ ఆధ్వర్యంలో ఇకపై ప్రాంగణ ఎంపికలను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని చెప్పారు.

ఇసుక డంపుల స్వాధీనం: కేసు నమోదు

నారాయణపేట, ఆగస్టు 24 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం దాసరి దొడ్డి గ్రామ శివారులో సుమారు 10 టిప్పర్ల ఇసుక డంపులపై టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ అధికారి ఆర్ ఐ విజయ్ పంచనామా అనంతరం లాండ్ ఓనర్ నరసింహులు, దాసరి దొడ్డి గ్రామం, ఇసుక డంపు ఓనర్, కొల్లూరు వెంకటప్ప తండ్రి ఏంకప్ప, దాసరి దొడ్డి గ్రామానికి చెందిన వారిదని తెలిసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని మక్తల్ ఎస్సై ఆచారి తెలిపారు.

తిరుపతి సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి

తిరుపతి, ఆగష్టు 24 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సహాయ పౌర సంబంధాల అధికారిగా గోపి నేడు భాద్యతలు చేపట్టారు. కడప జిల్లా ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయం నందు సీనియర్ సహాయకులుగా పని చేస్తున్న గోపికి సహాయ పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి కల్పిస్తూ తిరుపతి కార్యాలయంలో ఖాళీగా ఉన్న స్థానం నందు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, కడప వారు పోస్టింగ్ ఇస్తూ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నేడు శనివారం ఉదయం తిరుపతి సహాయ పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్

టిడిపి నేతలు నరసింహ యాదవ్ జగన్నాథం

తిరుపతి, ఆగస్టు 24 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుని వీటిని త్వరలో పరిష్కరిస్తామని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్,బీసీ నాయకులు జగన్నాథం తెలిపారు. తిరుపతి జిల్లా పార్లమెంట్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి నియోజకవర్గంలోని ప్రజలు పాల్గొని వారి సమస్యలను తెలియజేశారు. ఎందుకు టిడిపి నాయకులు సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొంతమంది సమస్యలను అధికారులకు ఫోన్ చేసి ఆ సమస్యలను పరిష్కరించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్,చేజర్ల మనోహర్ ఆచారి,టిడిపి నాయకులు యూత్ కన్వీనర్ కొండా రామారావు, పెంచలయ్యతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

ధర్మపురి, ఆగస్టు 24 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండల బొమ్మరెడ్డిపల్లె గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పారనంది సంపత్ మృతి చెందాడు. అంత్యక్రియలు చేయడానికి ఆర్థిక స్థోమత లేక పోవడంతో బొమ్మరెడ్డిపల్లే మాజీ సర్పంచ్ గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనగామ తిరుపతి ఫోన్ ద్వారా ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ కు పరిస్థితి వివరించగా స్పందించి అంత్యక్రియల కోసం ఫౌండేషన్ సభ్యుల ద్వారా పంపించారు.మృతుని కుటుంబ సభ్యులకు నగదును ఫౌండేషన్ ఇంచార్జి సభ్యులు వేల్పుల నాగరాజు,జంగ మహేందర్ అందరి సమక్షంలో అందజేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,గ్రామ మాజి ఎంపీటీసీ వేణుగోపాల్ రెడ్డి,ఫౌండేషన్ సభ్యుడు ఆవుల మహేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనగామ తిరుపతి,గ్రామస్తులు పాల్గొన్నారు. దామోదర్ యాదవ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

జిట్టా బాలకృష్ణా రెడ్డిని పరామర్శించిన కేటీఆర్

వలిగొండ, ఆగస్టు 24 (నిఘా న్యూస్): అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న జిట్టా బాలకృష్ణా రెడ్డిని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతోనూ కేటీఆర్ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పినట్లు వారికి సూచించారు ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ప్రతి సమస్యా పరిష్కరిస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం సాయంత్రం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండల కేంద్రంలో మంత్రి అచ్చెన్నాయుడు సుడిగాలి పర్యటన చేశారు. సంతబొమ్మాళిలో దమ్మల వీధి, కండ్ర వీధులు,బీసీ వీధులు, ఎస్సీ వీధుల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి స్థానిక సమస్యలు ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ద్విచక్ర వాహనంపై స్థానికులతో కలిసి గ్రామంలో మంత్రి పర్యటించారు.స్థానిక ప్రజలతో కలిసి నివాసాల మధ్య ప్రజలతో మమేకమై తిరిగారు. గ్రామంలో సాగునీటి సమస్య, రహదారి సమస్యలు, పక్కా మురుగు కాలువ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సామాజిక భవన నిర్మాణాలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ కార్యాలయ భవన సముదాయం ఒకే చోట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తూప్రాన్ లో ఇద్దరు దొంగల అరెస్టు

తూప్రాన్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): తూప్రాన్ పట్టణంలో వాహనాలు తనికి చేస్తుండగా టీఎస్. 35, హెచ్ 0622 నెంబర్ పై ఇద్దరు వ్యక్తులు వస్తుండగా వారిద్దరూ అనుమానస్పదంగా కనిపించగా పట్టుకొని విచారించగా వారిద్దరూ నేరస్తులు గోకని విష్ణువర్ధన్ రెడ్డి (24) మరాఠీ ప్రశాంత్ (26) సంవత్సరాలు తూప్రాన్ మండలంలోని నాగులపల్లి గ్రామంలో చేసిన దొంగతనం, మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామంలో చేసిన దొంగతనం మరియు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు దొంగతనాలు చేశామని ఒప్పుకున్నారని డిఎస్పి వెంక రెడ్డి తెలిపారు. రికవరీ చేసిన సొమ్ము వారి వద్ద నుండి సుమారు ఒక ఇనుప రాడ్, ఒక యాక్టివా, 20 వేలు, సుమారు 6.5 తులాల బంగారు ఆభరణాలు, 43 తులాల వెండి వస్తువులు తూప్రాన్ పోలీస్ వారు స్వాదిన పర్చుకున్నారని, నిందితులిద్దరిని రిమాండ్ కు తరలించామని వివరించారు. డిఎస్పి వెంకట్ రెడ్డి మీడియా సమావేశంలో పేర్కొన్నారు.ఈ కేసును చేదించిన సీఐ రంగకృష్ణ ఎస్ఐ శివానందం, కానిస్టేబుల్ గోవర్ధన్, కృష్ణ, వెంకట్ లను అభినందించారు. మీడియా సమావేశంలో సిఐరంగ కృష్ణ, ఎస్సై శివానందం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు ట్రాఫిక్ డ్యూటీ

ఉప్పల్, ఆగస్ట్ 24 (నిఘా న్యూస్): డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తులకు 2 రోజుల పాటు ట్రాఫిక్ డ్యూటీ చేయాలని మెజిస్ట్రేట్ ఆదేశించినట్లు ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి తెలిపారు. మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఉప్పల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు కోర్టు ఆదేశాలను అమలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారు ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద మద్యం తాగి వాహనం నడపొద్దని ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని నడిపిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గోసి గొంగిడితో.. ప్రజలను మేల్కొలిపిన గద్దర్

- ప్రజల భాషలో పాటలు రాసిన గొప్ప తాత్వికుడు గద్దర్
- పాలకుర్తిలో గద్దర్ జహీరుద్దీన్ ఏడాది యాది సభ

పాలకుర్తి, ఆగస్టు 24 (నిఘా న్యూస్): గద్దర్ యాదాది యాదిసభ సందర్భంగా పాలకుర్తిలో పండగ వాతావరణం నెలకొంది. గద్దర్ అభిమానులు సాంస్కృతిక కళాకారులు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్, బహుజన కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సభ పరిచయ కర్త పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్, గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన ప్రజాయుద్ధ నౌక గద్దర్, ప్రజా జర్నలిస్టు జహీరుద్దీన్ అలీఖాన్ ల యాదాది యాది సభను ఘనంగా నిర్వహించారు. సోమేశ్వర ఫంక్షన్ హాల్ నుండి ర్యాలీగా వెళ్లి రాజీవ్ గాంధీ చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి పూలను వేసి ఘనంగా నివాళులు లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ ఖాసిం పాల్గొని మాట్లాడుతూ ప్రజా విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి వారసత్వమే గద్దర్ జీవితమని ప్రొఫెసర్ డాక్టర్ ఖాసిం అన్నారు. ప్రజల భాషలో పాటలను రాసి ప్రజల జీవన విధానాన్ని తనదైన శైలిలో పాటకు పురుడు పోసి ప్రపంచానికి చాటి చెప్పి ప్రజలను చైతన్యవంతం చేసిన గద్దర్ ఒక తాత్వికుడు, యుగకర్త అని కొనియాడారు. అడవి బాటను వీడి జనజీవన స్రవంతిలో కలిసి ఓటు ద్వారానే రాజ్యాధికారం సాధ్యమవుతుందని గోసి గొంగిడి కట్టి పల్లె పల్లె తిరిగి పాటలు పాడిన గద్దర్ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడన్నారు. గద్దర్ విప్లవ చైతన్య స్ఫూర్తిని నేటి యువతరం వారసత్వంగా అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గద్దర్ అన్న జహీరుద్దీన్ ఖాన్ యాదాది సభను నిర్వహించడం చారిత్రాత్మకు అన్నారు. బైరి నరేష్ మాట్లాడుతూ గద్దర్ జీవితం నాకు ఆదర్శం అని గద్దర్ చిన్న నాటి నుండే ప్రశ్నించడం మొదలుపెట్టి ఉద్యమ కళాకారునిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. అనంతరం తెలంగాణ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ ఎల్లయ్య ఆధ్వర్యంలో గద్దర్ పాటలతో కళాకారులు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, మార్గం లక్ష్మీనారాయణ, సుంకరి బిక్షపతి,మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం, టిపిసిసి సాంస్కృతిక కళాకారులు చక్రాల రఘు, సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, మాన్యపు బుజెందర్, పాలకుర్తి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, ఉపాధ్యక్షుడు, బండిపెల్లి మధు రావణ్, జర్నలిస్టులు మాసంపెల్లి నాగయ్య, కొండపల్లి కుమారస్వామి,రేపాల అశోక్, కొత్తకొండ వాసు,గాదెపాక కిరణ్, ఎడవెల్లి రమేష్, తూటి పరశురాములు, అబ్బోజు యాకస్వామి, కమ్మగాని నాగన్న, కోతి సుధాకర్, ఎడవెల్లి యాకన్న, పసులాది ప్రశాంత్, బహుజన కులాల నాయకులు గద్దర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదు

బీఆర్ఎస్ ధర్నాలో రైతులు లేనే లేరు

సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య

పెబ్బేరు, ఆగస్టు 24 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ఆ పార్టీ అధికారంలో ఉన్న 10ఏళ్లలో చేయలేని రైతుల రుణమాఫీ 10నెలల్లో ఏకకాలంలో చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రాష్ట్రంలో రైతు భరోసా,2లక్షల వరకు ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా నిలబడి నిరూపించుకున్న రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. ఇటీవలి బీఆర్ఎస్ రైతు ధర్నాలో రైతులు ఎవరూ లేరని, రాజకీయ నిరుద్యోగులు మాత్రమే హడావిడి చేశారని పేర్కొన్నారు. బ్యాంక్ అకౌంట్, ఆధార్, పాస్ బుక్ లలో ఉన్న పేర్ల మధ్య తేడా వంటి సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయాధికారులను కలిసి మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి తప్పకుండా రుణమాఫీ చేస్తారని రైతులెవరూ అధైర్య పడవద్దని, రుణమాఫీ అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారని అన్నారు. సుమారు 18వేల కోట్లు రూపాయలు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ అయ్యాయని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఉదయం ధర్నా అని, సాయంత్రం మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాలలో ఉంటారని ఎద్దేవా చేశారు.

మట్టి గణపతులే పవిత్రం

టిజిపీసీబి ఆధ్వర్యంలో

చైతన్య కార్యక్రమాలు

ఘట్కేసర్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మనం మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేద్దాం, ఇంట్లో మన వీధిలో మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి పూజ చేద్దాం అనే అంశంతో మట్టి గణేష్ విగ్రహాలపై టీజీపీసీబీ ప్రచార కార్యక్రమాలు చేప ట్టింది. అందులో బాగంగా ఘట్ కేసర్ ప్రభుత్వ పాఠశాలలో చైతన్య కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాద్యతగా ఉండాలని సోషల్ సైంటిస్ట్ డాక్టర్ ప్రసన్న విజ్ఞప్తి చేశారు. పూజలో ఉపయోగించే పువ్వులు, మూలికలను కంపోస్ట్ చేయాలని, మట్టిలో కలవని పదార్థాలను స్వచ్ఛమైన నీటి వనరులలో ముంచవద్దని ప్రజలను ఈ సందర్భంగా ఆమె కోరారు. 2024 సంవత్సరపు గణేష్ చవితికి సంబంధించి మట్టి గణేష్ విగ్రహాల ప్రచారం కోసం టిజిపిసిబి చేస్తున్న పర్యావరణ చైతన్య కార్యక్రమాలలో భాగంగా శనివారం వర్క్షాప్ నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి వినాయకులను తయారు చేశారు. జిల్లాలో రెండు వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేయబోతున్నామని డాక్టర్ ప్రసన్న ప్రకటించారు.

పైపులైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్

మల్కాజిగిరి, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధి మారుతి నగర్ లో సుమారు 64 లక్షల వ్యయం తో 1000 డయా ఆర్ సి సి, పైప్ లైన్ నిర్మాణం శనివారం మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాము పనిచేస్తున్నాం అన్నారు. ఈ పైపు లైను నిర్మాణంతో కొన్ని కాలనీలకు వరద ముంపు నుండి ఉపశమనం కలుగుతుందని చెప్పారు. ప్రజలు అధికారుల సహకారంతో డివిజన్ పరిధి కాలనీలు, బస్తీలను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏఈ మధురిమ వర్క్ ఇన్స్పెక్టర్స్ నరేంద్ర, మహేందర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మూర్తి, గజ్రీనివాస్, ఐఎస్ రావు, కిరణ్, నాగరాజ, రవీంద్ర రుద్రరాజు, జయనంద్, డివిజన్ బిజెపి అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారావు, డివిజన్ కార్యదర్శి శివ గౌడ్, రమణ రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు

వరంగల్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాల, హనుమకొండ లో శనివారం జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాధికారి ఏ.గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులలో ఒత్తిడి అలసట ఆందోళనలు తగ్గించుకోవడానికి, ఆత్మహత్యల నివారణ కోసమై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన హనుమకొండ జిల్లా మానసిక వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.ప్రహసిత్ జిల్లా ప్రభుత్వ సైక్రియాటిస్ట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం లో బాగంగా విద్యార్థి దశలో కలిగే ఆందోళనలు, నిరాశ, ఆత్మహత్యల నివారణ మాదకద్రవ్యాల దుర్వినియోగం వాటి పర్యవసనాలు,పరీక్షల సమయంలో విద్యార్థిని విద్యార్థులు ఒత్తిడి లేకుండా మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవడం, ఎలాంటి ఆందోళన అలసటలు చెందకుండా పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రేణికుంట్ల. ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, స్టూడెంట్ కౌన్సిలర్స్ ఎం.రాజేంద్రప్రసాద్, వి.రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కుమారస్వామికి జాతీయ పురస్కారం

వరంగల్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక, జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు రామ మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని, తెలుగు భాషా దినోత్సవం- 2024 సందర్భంగా వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ మండలం, ఉర్స్ ప్రతాప్ నగర్, 40 వ డివిజన్ ప్రాంతానికి చెందిన పాల కుమారస్వామిని విశిష్ట విద్య, సామాజిక విశ్లేషణ సాహితీ సేవా రంగంలో సేవలందించినందులకు గాను తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజ్ రాజ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు మండలి లక్ష్మణ బాబు ప్రకటించినట్లు పురస్కార గ్రహీత పాల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15 వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు తనకు ఈ పురస్కారాన్ని అందిస్తున్న సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా విద్యార్థుల కృష్ణాష్టమి వేడుకలు

ఆకట్టుకున్న రాధాకృష్ణుల వేషధారణలు

ఆట పాటలతో సంబరాలు

వరంగల్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలో ముందస్తు పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముకుందా ముకుందా రారా కృష్ణయ్య రారా కృష్ణయ్య అంటూ రాధాకృష్ణుల వేషధారణలో విద్యార్థులు చేసిన ఆట పాటలు అందరిని అలరించాయి. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని నింపాయి. వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య హాజరై కృష్ణాష్టమి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను చిన్నప్పటి నుంచే విద్యార్థులలో కలిగేలా ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపు కుంటున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఎంతో గొప్పగా తమ రాధాకృష్ణుల వేషధారణలో వచ్చి ఉట్టి కొట్టి వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారని అన్నారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ముందుగానే తమ పాఠశాలలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు అశ్విని, నర్మద, యాస్మిన్, స్వప్న, రజిత, దివ్యశ్రీ, జహర, అఫ్రీన్, సిమ్రాన్, సుష్మిత, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శంభునిపేటలో అభ్యాస స్కూల్లో భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి పాఠశాల సెక్రటరీ మీర్జా అఖిల్ బేగ్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలపడం అభ్యాస స్కూల్ లక్ష్యం అని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ముత్యాలు అలరించాయి రాధాకృష్ణ అలంకరణ వేషాదారులతో పిల్లలు ప్రదర్శించిన నృత్యాలను విద్యార్థులు పేరెంట్స్ తిలకించారు ఈ కార్యక్రమంలో మండల శిరీష కోల రాము అభ్యాస ఫ్యామిలీ టీచర్స్, పేరెంట్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

మెరిట్ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు పంపిణీ చేసిన మల్లు నందిని

మధిర, ఆగస్టు 24 (నిఘా న్యూస్): తెలంగాణలో విద్యారంగం బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు.శనివారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల బిసి గురుకుల కళాశాలలో మధిరలో వివిధ పరీక్షల్లో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మల్లు నందిని లాప్ టాప్ లు పంపిణీ చేశారు.అనంతరం కౌన్సిలర్ మల్లాది వాసు అధ్యక్షులు జరిగిన కార్యక్రమంలో మల్లు నందిని మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కన్న కలలను నెరవేర్చాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో విద్యారంగానికి అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శిరీష,సుష్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా శ్రీనిధి విద్యాసంస్థల అధినేత వై అనిల్ కుమార్ నెహ్రూ పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్ రెడ్డి...

మా బావ ఫోన్ చేయ మంటావా..!

- అప్పటి మంత్రి పేరుతో భారీ ఎత్తున ప్రభుత్వానికి టోకరా
- శివసాయి రైస్‌మిల్లుపై రెవెన్యూ అధికారుల దాడులు
- 3.57కోట్లకు పైగా బకాయిలు
- మిల్లు యజమాని వెంకట్రామిరెడ్డి ఇంట్లో సోదాలు
- ఇంటి సామాన్లు జప్తు చేసిన రెవెన్యూ అధికారులు

పెబ్బేరు, ఆగస్టు 24 (నిఘా న్యూస్): అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మా బావ అని అధికారులతో చెప్పుకుంటూ కస్టం మిల్లింగ్ కోసం తీసుకున్న ధాన్యాన్ని మూడు సీజన్లుగా బియ్యం ఇవ్వకుండా పెద్దమొత్తంలో ప్రభుత్వానికి పెద్ద టోకరానే పెట్టాడు ఓ ప్రబుద్ధుడు. ఇతగాడు నడుపుతున్న రైస్ మిల్లు గతంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిది కావడం విశేషం. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని శివసాయి రైస్‌మిల్లు యజమాని జనుంపల్లి గ్రామానికి చెందిన వెంకట్రామి రెడ్డిపై కేసు నమోదైంది. కస్టం మిల్లింగ్ కోసం తీసుకున్న ధాన్యాన్ని మూడు సీజన్లుగా బియ్యం ఇవ్వకుండా పెద్దమొత్తంలో ప్రభుత్వానికి బకాయి పడ్డాడు. దీంతో ఉన్నతాధికారుల అధికారులు శనివారం మిల్లులో యజమాని ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. మొదట మిల్లు యజమానిని అదుపులోకి తీసుకొని విచారించారు. గత ప్రభుత్వంలో మిల్లులో అవినీతి జరిగింది అని ఎవరైనా పోతే మంత్రి మా బావ ఫోన్ చేయమంటావా అని బెదిరించే వాడని పలువురు చెబుతున్నారు. మంత్రి అండదండలతో కొన్ని కోట్లకు పడగెత్తాడు. ఏకంగా పభుత్వానికే నాలుగు కోట్లకు పైగా బకాయి పెట్టాడు. 2021-22 సంవత్సరానికి సంబంధించి ఆయన నుంచి రావాల్సిన రూ.3 కోట్ల 57లక్షల 22వేల 693రూపాయలు ధాన్యం డబ్బులు ప్రభుత్వానికి కట్టాల్సి ఉండగా జనుంపల్లి గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి సామాన్లు జప్తు చేయాలని చూసిన తహసీల్దారు లక్ష్మి, డీటి లక్ష్మికాంత్, ఆర్ఐ రాఘవేంద్ర విచారణ చేపట్టారు. దీంతో ఆ మిల్లు యజమాని ఇంటి తలుపులు మూసుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదించడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆయనను సముదాయించి బయటకు తీసుకు వచ్చారు. ప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యంలో ఆయన ప్రభుత్వానికి ఇచ్చిన బియ్యం

పోనూ సుమారు రూ.3 కోట్ల 57లక్షల 22వేల 693 మేర సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు బకాయి పడినట్లు విచారణలో తేలింది. దీంతో మిల్లు యజమానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ రైస్‌మిల్లు 2021-22లో ఖరీఫ్ లో 13,325 టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం మిల్లుకు కేటాయించింది. 5,628 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, 1,067టన్నులు మాత్రమే ఇచ్చారు. 4,561టన్నుల బియ్యం బకాయి ఉంది. ధాన్యంలో ప్రతి సీజన్‌లో 20శాతమైనా బియ్యం ఇవ్వలేదని విచారణలో తేల్చారు.

ఖమ్మం పర్యటనకు గవర్నర్‌కు ఆహ్వానం

గవర్నర్‌ను కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం, ఆగస్టు 24(నిఘా న్యూస్): రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. తన తండ్రి,మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డితో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్యాత్మికం, పర్యాటకంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఇటు ఖమ్మం ఖిల్లా, దక్షిణ ఆసియాలోనే పెద్దదైన బౌద్ధ స్థూపం,కూసుమంచిలో కాకతీయులు నిర్మించిన శైవాలయం అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానంతో పాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సింగరేణి, పలు కేంద్రీయ పరిశ్రమలు, ప్రాజెక్టులు, అటవీ సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. తమరు రాష్ట్ర గవర్నర్ గా ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తే మరింత ప్రాచుర్యం లభిస్తుందని, వీలైనంత త్వరగా రావాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్పందిస్తూ తప్పకుండా వీలైనంత త్వరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తానని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి మాటిచ్చారు. ఎంపీ స్పందిస్తూ గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మీర్పేట్ కబ్జాలపై హైడ్రా కమిషనర్ దృష్టి

కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్లు

బాలాపూర్, ఆగస్టు24 (నిఘా న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించుకున్నటువంటి ఇండ్లపైన, పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ల పైన, ప్రభుత్వ ఆదాయాన్ని గండికోడుతున్న కబ్జాదారులపై హైడ్రాకు ఫిర్యాదులు చేశారు. మీర్పేట్ కార్పొరేషన్ లోని మూడు చెరువుల ఎఫ్ టిఎల్ పరిధిలో నిర్మించుకున్నట్టువంటి వాటిపైన, నాళాలు కబ్జాలు చేసి ఇండ్లు నిర్మించుకున్నటువంటి వాటిపైన, షాపింగ్ కాంప్లెక్స్‌ల పైన, వివిధ అక్రమాలపైన హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్‌ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, ముత్తంగి కరుణానిధి, నీలా రవి నాయక్, మొక్క నందకుమార్, చెవ్వ మణెమ్మ, అరుణ ప్రభాకర్ రెడ్డి, శ్రావణ్ కుమార్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ కమిషనర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారని వివరించారు.

నల్లచెరువు సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

ఉప్పల్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ఉప్పల్ నల్ల చెరువు అభివృద్ధి, పరిరక్షణకు జిహెచ్ఎంసి అధికారంలో కదిలి వచ్చారు. శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి నల్లచెరువు అభివృద్ధి, పరిరక్షణకు నిధులు కేటాయించాలని కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఉప్పల్ లోని నల్ల చెరువును కార్పొరేటర్ రజిత రెడ్డితో కలిసి పరిశీలించారు. నల్ల చెరువులో అభివృద్ధి పనులతో పాటు పరిరక్షణ చర్యలకు చేపట్టాల్సిన పనులను వాటికి సంబంధించిన నిధులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ,హేచ్ఎండిఏ ఈఈ హరి కృష్ణ, ఈ ఈ ప్రాజెక్ట్స్ రోహిణి, రవీందర్,స్కయ్ వాక్ గ్రీనరీ ప్రాజెక్ట్ ఆఫీసర్ అఫ్రోజ్ ఈఈ హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ నర్సింగ్ రావు, డిఈ ర్.ఎన్.బి.సరిత డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ఎ ఎం హెచ్ ఓ మైత్రేయి ఈఈ నాగేందర్ బాకారం లక్ష్మణ్ సల్ల ప్రభాకర్ రెడ్డి పాలడుగు లక్ష్మణ్ అలుగుల అనిల్ కుమార్ ఆల్వాల్ భాస్కర్ రాఘవేందర్ హనుమంత్ ,ప్రశాంత్ రెడ్డి బజార్ నవీన్ గౌడ్ పీరంభి తదితరులు పాల్గొన్నారు.

172 కోట్లతో... విశాఖలో యూనిటీ మాల్

విశాఖపట్నం, ఆగస్టు 24 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో చేనేత హస్త కళలను ప్రోత్సహించేలా కేంద్రం మంజూరు చేసిన యూనిటీ మాల్ విశాఖ మధురవాడలో అందుబాటులోనికి రానుంది. ఋషికొండ బీచ్ నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో సముద్రపు ఒడ్డున ఈ మాల్ రూపుదిద్దుకోనుంది. ఐదు ఎకరాల స్థలంలో జి+4 తరహాలో 172 కోట్లతో దీనిని నిర్మిస్తారు. రెండు అంతస్తులు 62 షాపుల్లో వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ జిఐ గుర్తించిన ఉత్పత్తులు ఉంటాయని అధికారులు తెలిపారు.

పెయిడ్ పార్కింగ్ పై... వెనక్కి తగ్గిన మెట్రో అధికారులు

హైదరాబాద్, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మెట్రోస్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్ అమలు చేయడంపై మెట్రో అధికారులు మరోసారి వెనక్కి తగ్గారు. ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు పెయిడ్ పార్కింగ్ ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్ల వద్ద ఫ్రీ పార్కింగ్ సదుపాయం పునరుద్ధరించాలని ఆదివారం ఉప్పల్- నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు మహాధర్నా చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తిరిగి మెట్రో అధికారులు నిర్ణయం తీసుకునే వరకు మెట్రో స్టేషన్ల వద్ద ఫ్రీ పార్కింగ్ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.

సిపిఐ ఆధ్వర్యంలో... విజయవాడలో భూ బాధితుల సదస్సు

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపు

తిరుపతి, అగస్ట్ 24(నిఘా న్యూస్): గత ప్రభుత్వంలో జరిగిన భూ దండాలు భూ ఆక్రమణలపై సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి భూ సదస్సుకు భూ బాధితులు అందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బైరాగి పట్టెడులోనే సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను సిపిఐ ఆధ్వర్యంలో విడుదల చేశారు . ఈ సందర్భంగా పి మురళి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు భూ సమస్యలు పరిష్కరించాలని నేటి కూటమి ప్రభుత్వం భూ దందాలపై విచారణ చేపట్టడం స్వాగతించదగిందని అన్నారు. భూములు కోల్పోయిన వారు దౌర్జన్యంగా లాగేసుకున్న భూభాధితులు ఎన్నో ఏళ్లుగా పేదల నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు రానివారు అందరు కూడా 28వ తేదీ విజయవాడలో జరిగే భూ సదస్సుకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే శివారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏ.రాధాకృష్ణ జె.విశ్వనాథ్ పండి చలపతి నగర కార్యవర్గ సభ్యులు కే.పద్మనాభరెడ్డి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మందు బాబుల అడ్డాగా ప్రభుత్వ పాఠశాల

లోకేశ్వరం, ఆగస్టు 24 (నిఘా న్యూస్): మండలం కనకపూర్ ప్రాథమిక పాఠశాల మందుబాబులకు అడ్డాగా మారుతుంది. రాత్రివేళలో పాఠశాల ఆవరణతో పాటు తరగతి గదుల ముందు పలువురు వ్యక్తులు మద్యం తాగి సీసాలను అక్కడే వదిలేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

డాక్టర్లపై ఫిర్యాదులను సమీక్షించిన కలెక్టర్

- ఎన్టీఆర్ వైద్య సేవ కింద వైద్యం తీసుకొనే పెషెంట్లపై
- నయా పైస భారం వేయకూడదు
- కార్పొరేట్ ఆసుపత్రులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

శ్రీకాకుళం, ఆగస్టు24 (నిఘా న్యూస్): డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద వైద్యం తీసుకొనే పెషెంట్లపై ఆర్థిక భారం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు. కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సమావేశంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి పేషెంట్ల నుండి ఏ విధమైన నగదు వసూలు చేయకుండా వైద్యం చేయడంపై కార్పొరేట్ ఆసుపత్రులతో శనివారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేషెంట్లపై ఆర్థిక భారం వేయకుండా నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించాలన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఆసుపత్రుల్లో చేరే పేషెంట్లకు నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించే బాధ్యత ఆరోగ్య మిత్ర బాధ్యత వహించాలన్నారు. పేషెంట్స్ ఎవరైనా ఫిర్యాదు చేస్తే సమావేశం రోజున సమావేశానికి ఫిర్యాదు చేసే పేషెంట్లను కూడా పిలవాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ పొగిరి ప్రకాశరావు మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పేషెంట్లకు వైద్య పరీక్షలు చేసే చార్జీలు డిసిప్లే చేయాలన్నారు. సెకండరీ పరీక్షలకు పేషెంట్ల నుండి నగదు వసూలు చేయరాదని చెప్పారు. ఫైర్, బయోమెడికల్ వేస్టేజ్ మేనేజ్మెంట్ లపై కలెక్టర్ ఆరా తీయగా రెయిన్బో కి ఇస్తున్నట్లు ప్రకాశరావు తెలిపారు. పేషెంట్లు ఆసుపత్రులకు వైద్యం నిమిత్తం వస్తే అక్కడ ఆ వైద్యం లేకపోతే ఎక్కడైతే ట్రీట్ మెంట్ ఇస్తారో ఆ ఆసుపత్రుల పేర్లు ఖచ్చితంగా తెలిపాలన్నారు. భోజనం మెనూలో పాలు, పళ్లు ఉన్నట్లు చూడాలని చెప్పారు. 108సర్వీసులను పక్కాగా వినియోగించాలని వివరించారు. వివిధ ఆసుపత్రుల పై ఫిర్యాదులు

గూర్చి ఆయన ఆడుగగా ఫిర్యాదులపై కో ఆర్డినేటర్ కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీకాంత్, కార్పొరేట్ ఆసుపత్రులకు సంబంధించి ప్రతినిధులు జెమ్స్ నుండి జనరల్ మేనేజర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కిమ్స్ నుండి సోమేశ్వరరావు, మెడికవర్ నుండి మేనేజర్ శివ కుమార్, తదితర ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు

వాటిని కూడా కూల్చేస్తేనే ప్రజలు హర్షిస్తారు: కెఏ పాల్

హైదరాబాద్,ఆగస్ట్24(నిఘా న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ కట్టడాల కూల్చివేత, ప్రభుత్త ఆస్తుల పరిరక్షణెళి ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా దూకుడు ప్రదర్శిస్తోంది. అక్రమ కట్టడాలు, కబ్జాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చిన వెంటనే విచారణ చేసి రంగంలోకి దిగుతోంది. దీంతో భూకబ్జాదారులు హైడ్రా పేరు చెబితేనే వణిపోతున్నారు. ఈ క్రమంలో హైడ్రా పని తీరుపై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ స్పందించారు. ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు జరిపి నిర్మాణాలు చేపట్టారని, వాటిని కూడా కూల్చేయాలని పాల్ అన్నారు. మంచినీటి సరస్సులు, చెరువులను రక్షించేందుకు హైడ్రా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కూల్చివేతలను స్వాగతిస్తూనే... పారదర్శకంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చిన తరహాలోనే.. ఎంతటి వారినైనా వదలకుండా అక్రమ కట్టడాలను నేలమట్టం చేయాలన్నారు. తన, మన బేధం లేకుండా చెరువులను రక్షించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతున్న ముగ్గురు మంత్రులు కూడా ఎన్ కన్వెన్షన్ తరహాలోనే చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని.. వారివి కూడా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు ప్రభుత్వానికి నెల రోజులు టైం ఇస్తున్నామని కూల్చివేతలు జరపకపోతే తానే స్వయంగా హైకోర్టును ఆశ్రయించి కూల్చివేతలు జరిగేలా చూస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com